ఎస్సీ కమిషన్‌ చైర్మెన్‌గా 18న ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ జహీరాబాద్‌



రాష్ట్ర ఎస్సీ కమిషన్‌ చైర్మెన్‌గా ఈనెల 18న ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు వై.నరోత్తం తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి గత 15ఏండ్లుగా వివిధ రకాలుగా ప్రజాసేవ చేయడాన్ని గుర్తించి.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావులు తనను రాష్ట్ర ఎస్సీ కమిషన్‌ చైర్మెన్‌గా నియమించడం ఎంతో సంతోషకరమన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళలా కత నిశ్చయంతో తను బాధ్యతను నిర్వర్తిస్తాన న్నారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రంలోని, నియోజకవర్గంలోని అభిమానులు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 10 గంటలకు జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హెూమ్‌ మినిస్టర్‌ మహమ్మద్‌ అలీ, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావులు హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశంలో టిఆర్‌ఎస్‌ నాయకులు సయ్యద్‌ మసూద్‌ హుస్సేన్‌, కష్ణ, సంగమేశ్వర పాటిల్‌, షికారి గోపాల్‌, శ్రీకాంత్‌ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 17 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

ప్రపంచ చెవిటి దినోత్సవం సందర్భంగా అవగాహనా సదస్సు



నవతెలంగాణ-సంగారెడ్డి: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంటాక్ట్‌ జిల్లా ప్రధాన న్యాయమూర్తి టి.సుదర్శన్‌ సూచనలతో.. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె. హన్మంత రావు శనివారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో ప్రపంచ చెవిటి దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీయేడు సెప్టెంబర్‌ 17న చెవిటి దినోత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. ప్రతీపది మందిలో ఒకరికి చెవి, వినికిడి సమస్యలు ఉన్నాయని ఓ సర్వేలో తేలిందన్నారు. ప్రస్తుతం గంటలకొద్దీ ఫోన్‌లో మాట్లాడటం, పెద్ద పెద్ద శబ్దాలతో పాటలు వింటున్నారని.. దీన్ని తగ్గించుకోవాలన్నారు. ముఖ్యంగా గర్భిణీలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. డాక్టర్‌ సలహాలు తీసుకోకుండా ఎటువంటి మందులు వేసుకోవద్దన్నారు. ఏదైనా న్యాయ సహాయం కావాలనోచో మా న్యాయ సేవాధికారి సంస్థ కార్యాలయం సంగారెడ్డిలో సంప్రదించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్‌ అనిల్‌ కుమార్‌, ఈఎన్‌టి డాక్టర్‌ రమేష్‌, సాగర్‌ ప్రభుత్వ మెడికల్‌ కళాశాల లెక్చరర్స్‌, ఉద్యోగులు, నర్సింగ్‌ విద్యార్థులు, నర్సులు పాల్గొన్నారు.

రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా రాజయ్య, యాదవ్‌ రెడ్డి





నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రైతు సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశాన్ని స్థానిక కేవల్‌ కిషన్‌ భవన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. నూతన జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాదవ రెడ్డి, జిల్లా అధ్యక్షులుగా కే. రాజయ్య, ఉపాధ్యక్షులుగా జయరాజు, బి.నరసింహారెడ్డి, ఎస్‌ మల్లారెడ్డి. సహాయ కార్యదర్శిగా ఎన్‌. శ్రీనివాస్‌, మల్లారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులుగా విట్టల్‌, పి.నరసింహారెడ్డి, సంగమేశ్వర్‌ రెడ్డి ,జైపాల్‌ రెడ్డి, సందీప్‌ రెడ్డి ,మైపాల్‌ రెడ్డి, రామాంజనేయులు, వెంకటేష్‌, దామోదర్‌, అశోక్‌, భూషణం, భోజిరెడ్డి, ఏం.శ్రీనివాస్‌, ఎన్‌.శ్రీనివాస్‌, సందీప్‌ రెడ్డి తదితరులు ఎన్నికయ్యారు. నూతన జిల్లాకు అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. జిల్లాలో రైతాంగ సమస్యలపై తెలంగాణ రైతు సంఘం నిరంతరం పోరాడుతున్నదన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పైన, అదేవిధంగా గిట్టుబాటు ధరలపై, మార్కెట్‌ సమస్యలపైన, ధరణి భూ సమస్యల పైన, పోరాడుతామన్నారు. ప్రణాళిక ఆధారంగా రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్‌ ప్రశాంత్‌ జీవన్‌ పాటిల్‌

నవ లితెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్‌



స్వచ్ఛత కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్‌ ప్రశాంత్‌ జీవన్‌ పాటిల్‌ తెలిపారు. దేశవ్యాప్తంగా స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగంగా తాగునీరు, పారిశుద్ధ్య శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, పట్టణాభివృద్ధి శాఖ ఉమ్మడిగా అక్టోబర్‌ 2 వరకు నిర్వహించనున్న స్వచ్ఛత హే సేవ పక్షోత్సవాలను శనివారం జిల్లా సమీకృత కలెక్టర్‌ కార్యాలయంలో ప్రారంభించారు. వర్చువల్‌ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు హర్దీప్‌సింగ్‌ పూరి, గజేంద్ర సింగ్‌ శకావత్‌, శ గిరిరాజ్‌ సింగ్‌ మాట్లాడారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి దేవకీదేవి, డి ఎల్‌ పి ఓ మల్లికార్జున్‌ తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం



నవతెలంగాణ నర్సాపూర్‌

నర్సాపూర్‌ పట్టణంలో ఓ బాలిక అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది ఇందుకు సంబంధించిన ఎస్సై శివకుమార్‌ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నర్సాపూర్‌ పట్టణానికి చెందిన ఏర్పుల.పోచయ్య . రాములమ్మ ల దంపతుల కూతురు ఏర్పుల సంధ్య 11 సంవత్సరాలు అనె బాలిక ఈనెల పదవ తేదీ నుంచి కనబడుటలేదని తెలిపారు. పచ్చ రంగు డ్రెస్‌ ధరించగ ఎత్తు సుమారు నాలుగు ఫీట్ల ఉన్నట్టు తెలిపారు. బాలిక తల్లి రాములమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శివకుమార్‌ తెలిపారు. బాలిక ఆచూకీ తెలిసిన వారు ఫోన్‌ నెంబర్‌ 8712657940, 8712657941 ఫోన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

కాంగ్రెస్‌ విజయభేరిని విజయవంతం చేయండి

- టీపీసీసీ సభ్యులు మాదాడి జస్వంత్‌రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్‌: హైదరాబాదులోని తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్‌ విజయభేరి విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు మాదాడి జస్వంత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్‌ అధినేత్రి సోనియా గాంధీ, యువ నేత రాహుల్‌ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, రాష్ట్ర కాంగ్రెస్‌ పరిశీలకులు మల్లికార్జున్‌ ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌ రెడ్డి ఈ సభకు హాజరవుతున్నారని తెలిపారు. గజ్వేల్‌ నియోజకవర్గం ఉమ్మడి ఏడు మండలాల నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు నాయకులను తరలిస్తున్నట్లు చెప్పారు. 2023లో కాంగ్రెస్‌ పార్టీ అధికారంకు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌ ప్రజాసంరక్షణను పూర్తిగా విస్మరించినట్లు మండిపడ్డారు. పది సంవత్సరాల్లో గజ్వేల్‌ నియోజకవర్గంలో ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు, గ్రామాలు కోల్పోయినవారిని ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.

మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్‌



సమీకృత జిల్లా కార్యాలయల సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం రామచంద్రపురం వారి ఆధ్వర్యంలో జిల్లాలో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను జిల్లా కలెక్టర్‌ ప్రశాంత్‌జీవన్‌ పాటిల్‌ చేతుల మీదుగా సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌ శ్రీనివాస్‌ రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఈఈ కూమార్‌ పాటిల్‌, ఎస్‌ఈఎస్‌ రవీందర్‌, కలెక్టరేట్‌ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కలుషితం చేయొద్దు

జిల్లా అడిషనల్‌ కలెక్టర్‌(రెవెన్యూ) శ్రీనివాస్‌రెడ్డి

నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్‌



వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని, తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని, పర్యావరణాన్ని కాపాడాలని సిద్దిపేట్‌ జిల్లా అడిషనల్‌ కలెక్టర్‌ (రెవిన్యూ) శ్రీనివాస్‌ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టర్‌ కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాల యం, ఆర్‌.సి.పురంవారు రూపొందించిన వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం అడిషనల్‌ కలెక్టర్‌ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల, సహజ రంగులు ఉపయోగించి తయారు చేసిన మట్టి విగ్రహాలని పూజించాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి పోస్టర్‌ ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు. వంటేరు ప్రతాపరెడ్డి చైర్మన్‌ ఫారెస్ట్‌ డెవలప్మెంట్‌ కార్పొరేషన్‌ గవర్నమెంట్‌ ఆఫ్‌ తెలంగాణ, రవీందర్‌ పాల్గొన్నారు.

చట్టసభలలో బీసీ, మహిళా రిజర్వేషన్లను ప్రవేశపెట్టాలి



నవ తెలంగాణ -గజ్వేల్‌

చట్టసభలలో బీసీ, మహిళా రిజర్వేషన్లను ప్రవేశపెట్టేందుకు వీలుగా పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ, ముఖ్యమంత్రి కేసీఆర్‌ అధ్యక్షతన తీర్మానించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు గజ్వేల్‌ నియోజకవర్గంలోని బీసీ ప్రజాప్రతినిధులు తెలిపారు. శనివారం గజ్వేల్‌ పట్టణంలోని ముఖ్యమంత్రి క్యాంప్‌ కార్యాలయంలో చట్టసభలలో బీసీ, మహిళా రిజర్వేషన్లను ప్రవేశపెట్టేందుకు తీర్మానం చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌ చిత్రపటానికి గజ్వేల్‌ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ మాదాసు శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు,పాక్స్‌ చైర్మన్లు, పార్టీ అధ్యక్షులు పాలాభిషేకం చేశారు. గజ్వేల్‌ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ మాదాసు శ్రీనివాస్‌,తూప్రాన్‌ మున్సిపల్‌ చైర్మన్‌ రవీందర్‌ గౌడ్‌,వివిధ మండలాల ఎంపీపీలు బాలేశంగౌడ్‌, ర్యాగల సుగుణ దుర్గయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో జోష్‌

- వలసలపై దృష్టి సారించిన అధిష్టానం
- సీడబ్ల్యూసీ సమావేశాల సంబరం
- నేటి తుక్కుగూడ విజయభేరి సభకు భారీ జన సమీకరణ
- దామోదర రాజనర్సింహకు సీడబ్ల్యూసీలో చోటు
- ఎమ్మెల్యే జగ్గారెడ్డికి ప్రాధాన్యత ఇస్తున్న అధిష్టానం
- జహీరాబాద్‌లో చంద్రశేఖర్‌ చేరికతో పెరిగిన బలం
- మైనంపల్లి చేరితే మెదక్‌లో కొత్త ఊపు



నవతెలంగాణ-మెదక్‌ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్‌ శ్రేణుల్లో జోష్‌ పెరుగుతోంది. ఇతర పార్టీల నుంచి వలసలు పెరుగుతున్నాయి. ఏఐసీసీ ఢిల్లీ అధిష్టానం తెలంగాణపై కేంద్రీకరించి పని చేస్తోంది. 17న హైదారబాద్‌లో సీడబ్ల్యూసీ సమావేశాలు, తుక్కుగూడలో విజయభేరీ సభకు భారీ ఏర్పాట్లు చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ చేత ఆరు అభయ హస్తాల పేరిట ఎన్నికల హామీలను ప్రకటించనున్నారు. సోనియా సభకు ఉమ్మడి మెదక్‌ జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున జనసమీకరణ చేస్తున్నారు. టికెట్‌ ఆశిస్తున్న ఆశావహులు పోటీ పడి జన సమీకరణపై దృష్టి పెట్టారు. మరో పక్క జిల్లాకు చెందిన దామోదర రాజనర్సింహ్మకు సీడబ్యూసీలో స్థానం కల్పించారు. ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డికి అధిష్టానం ప్రాధాన్యతనిస్తుంది. జహీరాబాద్‌లో చంద్రశేఖర్‌, మెదక్‌లో మైనంపల్లి కుటుంబం, పటాన్‌చెరు ఇతర నియోజకవర్గాల్లో ముఖ్యమైన నాయకుల్ని చేర్చుకోవడం ద్వారా మరింత బలపడాలని చూస్తున్నారు.

విజయభేరి సభకు భారీ సమీకరణ

కాంగ్రెస్‌ పార్టీ తుక్కుగూడలో నిర్వహించే విజయభేరి సభకు కాంగ్రెస్‌ శ్రేణులు భారీ ఎత్తున తరలిపోనున్నారు. ఉమ్మడి మెదక్‌ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌ పార్టీలో టికెట్లు ఆశిస్తున్న ఆశావాహులు ఎవరికి వారే పోటీ పడి జనసమీకరణ చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోనిఅందోల్‌లో దామోదర రాజనర్సింహ్మ, సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి, జహీరాబాద్‌లో డాక్టర్‌ చంద్రశేఖర్‌ నాయకత్వంలో జన సమీకరణ చేస్తున్నారు. పటాన్‌చెరులో కాట శ్రీనివాస్‌, గాలి అనిల్‌కుమార్‌, నారాయణఖేడ్‌లో సురేష్‌ షేట్కర్‌, సంజీవరెడ్డి పోటా పోటీగా సమీకరణ చేస్తున్నారు. మెదక్‌ నియోజకవర్గంలో తిరుపతిరెడ్డి, మేడం బాలకృష్ణతో పాటు మైనంపల్లి కూడా తన అనుచరుల్ని తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. నర్సాపూర్‌ నుంచి ఆకుల రాజిరెడ్డి, గాలి అనిల్‌కుమార్‌ పోటా పోటీగా జనసమీకరణ చేస్తున్నారు. సిద్దిపేటలో దరిపల్లి చంద్రం, సూర్యచంద్రవర్మ, గజ్వేల్‌లో నర్సారెడ్డి, దుబ్బాక నుంచి చెర్కు శ్రీనివాసరెడ్డి, కత్తికార్తిక గౌడ్‌ పోటీ పడి జనాలను సమీకరిస్తున్నారు. హుస్నాబాద్‌ నుంచి పోటీ చేయాలని చూస్తున్న పొన్నం ప్రభాకర్‌ తన బలాన్ని చూపేందుకు జనసమీకరణకు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్‌ శివారు ప్రాంతంగా ఉండడంతో ఉమ్మడి మెదక్‌ నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు, కాంగ్రెస్‌ అభిమానుల్ని తరలించేందుకు వాహనాలు, ఇతర ఏర్పాట్లు చేశారు. విజయభేరి సభను జయప్రదం చేయాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం చేశారు.

పదవులు, వలసలు కలిసొచ్చేనా..!

పక్క పార్టీల నాయకుల వలసల్ని ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్‌ అధిష్టానం పాత నాయకత్వానికి పదవులిస్తూ ప్రాధాన్యత పెంచుతోంది. ఈ రెండు ఎత్తుగడలు ఆ పార్టీకి ఏ మేరు కలిసొస్తుందో చూడాలి. తెలంగాణలో అధికారంలోకి రావాలనే వ్యూహంతో పావులు కదుపుతున్న కాంగ్రెస్‌ ఢిల్లీ పెద్దలు కేసీఆర్‌ సొంత జిల్లా అయిన సిద్దిపేట, మెదక్‌, సంగారెడ్డి జిల్లాలపై దృష్టి సారించారు. ఈ ప్రాంతంలో ఉన్న నాయకులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. మాజీ డిప్యూటీ సీఎంగా పనిచేసిన దామోదర రాజనర్సింహ్మను శాశ్వత సీడబ్యూసీ సభ్యులుగా నియమించారు. రేవంత్‌రెడ్డిపై అసమ్మతి గళం విప్పిన ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డిని శాంతింప చేశారు. అధిష్టానం జోక్యం చేసుకుని నేరుగా అతనితో మాట్లాడుతున్నారు. జగ్గారెడ్డికి అధిష్టానం ప్రాదాన్యత ఇస్తుండడంతో ఆయన పార్టీ వీడుతారనే ప్రచారం కొట్టుకుపోయింది. ఇక పక్క పార్టీల నుంచి వలసల్ని ప్రోత్సహిస్తున్నారు. గెలుపుకు అవకాశాలున్న జహీరాబాద్‌లో కాంగ్రెస్‌ ఇంచార్జీగా ఉన్న నరోత్తం బీఆర్‌ఎస్‌లో చేరడంతో కాంగ్రెస్‌కు అభ్యర్థి లేకుండా పోయారు. దీంతో వికారబాద్‌కు చెందిన డాక్టర్‌ చంద్రశేఖర్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. జహీరాబాద్‌ టికెట్‌ ఆఫర్‌ పెట్టి పార్టీలో చేర్చుకున్నారు. ఆయన తెలంగాణ ఉద్యమకారుడు కావడంతో జహీరాబాద్‌లో గెలిచే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. ఇక పటాన్‌చెరులోనూ బీఆర్‌ఎస్‌ టికెట్‌ రాని నీలం మధును పార్టీలో చేర్చుకోవాలని కూడా చర్చలు జరుపుతున్నారు. మెదక్‌ జిల్లాలో మైనంపల్లి కుటుంబం బీఆర్‌ఎస్‌కు దూరమయ్యారు. తండ్రికొడుకులిద్దరికీ టికెట్‌ ఇస్తామన్న హామీ ఇచ్చి హనుమంతారావు, రోహిత్‌లను కాంగ్రెస్‌లో చేర్చుకోవాలని కాంగ్రెస్‌ యోచిస్తుంది. ఇది జరిగితే మెదక్‌ జిల్లాలో కాంగ్రెస్‌ బడపడే అవకాశాలున్నాయి. ఇక సిద్దిపేట, గజ్వేల్‌, దుబ్బాకలోనూ ఇతర పార్టీల్లోని అసమ్మతి నాయకుల్ని ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఆరు అభయ హస్తాలపైనే ఆశలు

బీఆర్‌ఎస్‌ను ఢీకొట్టి అధికారంలోకి వచ్చేందుకు ఆరు అభయ హస్తాలను ప్రకటించేందుకు సిద్ధమైంది. విజయభేరి సభలో సోనియాగాంధీ చేత ఎన్నికల హామీలను ప్రకటించనున్నారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే హామీలు అమలు చేస్తామని చెబుతున్నారు. ఆరు హామీలు హస్తం పార్టీకి ఏ మేరకు కలిసొస్తాయో వేచిచూడాలి.

- రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణ మాఫీ
- దళితులకు రూ.12 లక్షల ఆర్థిక సాయం
- మహిళలకు రూ.500లకే గ్యాస్‌ సిలిండర్‌
- ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ
- బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- బీసీ, మైనార్టీలకు సబ్‌ ప్లాన్‌

సబ్బండవర్గాల అభివృద్ధే కేసీఆర్‌ ధ్యేయం

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

నవ తెలంగాణ - పటాన్‌ చెరు



తెలంగాణ రాష్ట్రంలో సబండ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ ముందుకు వెళున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. శనివారం పటాన్‌చెరు పటణంలోని జీఎంఆర్‌ కన్వెన్షన్‌ సెంటర్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీబంధు రెండో విడత, మైనార్టీ బంధు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌, జీవో నెంబర్‌ 58, 59 లబ్ధిదారులకు మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ 65 సంవత్సరాల పాటు భారతదేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్‌ పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం ఏనాడూ ఆలోచించలేదని విమర్శించారు. నేడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. మాయ మాటలతో ఆచరణ సాధ్యం కానీ హామీలతో మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. దేశంలో రాష్ట్రంలో పేదరికాన్ని పెంచి పోషించిన ఖ్యాతి కాంగ్రెస్‌ పార్టీకే దక్కిందన్నారు. పేద ప్రజలు ఆకలితో అలమటించినప్పుడు అన్నం పెట్టడం చేతకాని కాంగ్రెస్‌ పార్టీ నేడు గోరుముద్దలు పెడతామంటూ ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. అధికారంలోకి వస్తే ఇవి చేస్తాం అవి చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం మాని, అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రజలకు ఏం చేస్తున్నారో చెప్పాలని డిమాండ్‌ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్‌, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు లాంటి విప్లవాత్మక పథకాలను కాంగ్రెస్‌, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.మోసపోతే గోసపడుతామని, తెలంగాణ ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

శరవేగంగా పటాన్చెరు అభివృద్ధి

ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా, మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గం గత పది సంవత్సరాలలో ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చెందుతోందని మంత్రి హరీశ్‌రావు ప్రశంసించారు. నియోజకవర్గంలో కొత్తగా మూడు మున్సిపాలిటీలు, రెండు మండలాలు ఏర్పాటు చేయడంతో పాటు ఆర్డీవో, కార్యాలయం, సబ్‌ రిజిస్టర్‌ కార్యాలయం, పాలిటెక్నిక్‌ కళాశాలను మంజూరు చేశామని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్‌ పర్యటన సందర్భంగా మూడు మున్సిపాలిటీలకు రూ.55 కోట్ల చొప్పున రూ.165 కోట్లు, మూడు డివిజన్లకు రూ.30 కోట్లు, 55 గ్రామపంచాయతీలకు రూ.35 లక్ష చొప్పున నిధులు విడుదల చేసి వాటి అభివృద్ధికి పునాది వేశామని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ నాయకత్వంలో పటాన్‌చెరు ఎమ్మెల్యేగా గూడెం మహిపాల్‌ రెడ్డిని మూడోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన
ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌ రెడ్డి

మినీ ఇండియా గా పేరొందిన పటాన్‌ చెరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్‌ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌ రెడ్డి తెలిపారు.పటాన్‌ చెరు అభివృద్ధికి వేలకోట్ల రూపాయలు మంజూరు చేస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్న సీఎం కేసీఆర్‌ ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్‌ ప్రారంభించిన డబుల్‌ బెడ్‌ రూమ్‌ ఇళ్లల్లో పటాన్‌ చెరు నియోజకవర్గానికి 10 శాతం స్థానిక కోట కేటాయించాలని ఆయన మంత్రి హరీష్‌ రావు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విడతల వారీగా చివరి లబ్ధిదారుడి వరకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్‌ భూపాల్‌ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా కలెక్టర్‌ శరత్‌, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాటంలో జిల్లా చరిత్ర గొప్పది

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజ్‌

నవతెలంగాణ జహీరాబాద్‌



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జిల్లా చరిత్ర గొప్పదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజ్‌ తెలిపారు. శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జహీరాబాద్‌ పట్టణంలోని భీమ్‌ భవన్‌ కళ్యాణ మండపంలో సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు హాజరయ్యారు. పార్టీ జహీరాబాద్‌ ఏరియా కార్యదర్శి బి.రాంచందర్‌ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జయరాజ్‌, రామచందర్‌ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వేల మంది కమ్యూనిస్టులు, రైతులు, నైజాం గుండాల చేతిలో, పోలీసు క్యాంపుల్లో నెలల తరబడి చిత్రహింసలు గురయ్యారని చెప్పారు. కోట్లాది రూపాయల విలువచేసే ఆస్తులను లూటీలు చేశారని తెలిపారు. గ్రామాలలోని పటేళ్లు నిరుపేదల భూములను తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద ఎక్కించుకోవడంతో భూస్వాములుగా మారిపోయారని తెలిపారు. నిరుపేదలు నిరుపేదలుగా మారిపోయారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని కమ్యూనిస్టుల నాయకత్వంలో నిర్వహించారని, గ్రామాలలో భూమిలేని పేదలందరికీ భూమిని పంచి వెట్టిచాకిరీ, దోపిడీ నుంచి విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని, ఈ చరిత్రను వక్రీకరించే వారి గురించి ప్రజలకు వివరించి చైతన్యం చేయాలన్నారు. నాడు జహీరాబాద్‌లో కమ్యూనిస్టు నాయకుడు పాంపాడు రామారావు నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు జరిగినట్లు గుర్తు చేశారు. నేడు జహీరాబాద్‌లో ప్రభుత్వం నిమ్జ్‌ పేరుతో, ప్రభుత్వ వెంచర్ల పేరుతో భూములను చౌకగా పేదల నుంచి లాక్కోవడానికి కుట్ర జరుగుతోందన్నారు. దీనికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. సీపీఐ(ఎం) నాయకులు కే.చంద్రన్న, మహిపాల్‌, ఎం.ప్రభు, నరేష్‌, తుల్జారాం, నరసింహులు, ఆర్‌, నర్సింలు, నరసిం హులు, శంకర్‌, ముజాహిద్‌, సలీమొద్దీన్‌ పాల్గొన్నారు.





కదంతొక్కిన అంగన్వాడీలు

- మెదక్‌ ఎమ్మెల్యే క్యాంప్‌ కార్యాలయం ముట్టడి
- సీఐటీయు ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం

నవతెలంగాణ-మెదక్‌

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌ చేస్తూ అంగన్వాడీ ఉద్యోగులు కదం తొక్కారు. శనివారం మెదక్‌ జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే క్యాంప్‌ కార్యాలయాన్ని ముట్టడించారు. మండుటెండలో బైఠాయించి ధర్నా చేపట్టారు. అనంతరం క్యాంపు కార్యాలయం ఆపరేటర్‌ శ్రీశైలంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై నిర్బంధాలను ప్రయోగించి టీచర్లు, హెల్పర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె నోటీసు ఇచ్చాక అంగన్వాడీ రంగంలో ఉన్న అన్ని ఉద్యోగ సంఘాలతో ఆగస్టు 17న మంత్రి సత్యవతి రాథోడ్‌ చర్చలు జరిపి కొన్ని అంగీకరించినట్లు తెలిపారు ఆ చర్చల్లో మంత్రి అంగన్వాడి విషయాల పై ప్రస్తావిస్తూ టీచర్లు రిటర్మెంట్‌ అయితే రూ. 2 లక్షలు, ఆయాలకు రూ. 1 లక్ష చొప్పున బెనిఫిట్స్‌ ఇస్తామని చెప్పినట్లు తెలిపారు. కానీ అందుకు భిన్నంగా ఏకపక్ష నిర్ణయాలతో ప్రభుత్వం టీచర్లకు రూ. లక్ష, ఆయాలకు రూ.50 వేల చొప్పున బెనిఫిట్స్‌ అందజేస్తున్నట్లు జీవో విడుదల చేయడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. అలాగే రిటైర్మెంట్‌ వయసును 65 సంవత్సరాలకు పెంచుతూ జీవో జారి చేయడం జరిగిందని, ఆన్లైన్‌ పని విధానం కూర్చొని రికార్డులు రాయడం వలన అంగన్వాడి ఉద్యోగులు అనేక బ్యాక్‌ పెయిన్‌, జబ్బుల బారిన పడి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో 50 నుంచి 60 ఏళ్లకే ముసలితనం వచ్చేస్తుందని, 65 ఏళ్ల వయసులో పనులు చేయడం అసాధ్యమైన విషయమన్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా కొన్ని తోత్తు యజమాన్యాలను ప్రభుత్వం తయారుచేసుకొని వారితో తప్పుడు ప్రకటనలు ఇప్పించి అంగన్వాడి ఉద్యోగులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వ మోసపూరిత మాటలను నమ్మొద్దని కోరారు. చట్టబద్ధంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్ల పై హెల్పర్ల పై బెదిరింపులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ సెంటర్ల తాళాలు పగుల కొడుతున్నట్లు తెలిపారు. ఆదివారాల్లోనూ సెంటర్లను విజిట్‌ చేసి గ్రామాల్లో సర్పంచ్లు సెక్రటరీలు అంగన్‌ వాడీల పై వొత్తిడి తీసుకు వస్తున్నట్లు విమర్శించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడి యూనియన్ల తో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. సీఐటీయూ జిల్లా నాయకురాలు బాలమని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. మల్లేశం ఉన్నారు.

నవ తెలంగాణ - దౌల్తాబాద్‌: సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్‌ మండల కేంద్రంలో అంగన్వాడి ఉద్యోగుల సమ్మె ఆరవ రోజు సందర్భంగా దౌల్తాబాద్‌ మండల కేంద్రంలో మోకాళ్లపై కూర్చొని నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి గొడ్డుపర్ల.భాస్కర్‌ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా అధికారులతో బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అన్నారు.ఇలాంటి బెదిరింపుల వలన ఆదిలాబాద్‌ జిల్లా ఉట్నూరు మండలంలో నిన్న ఆయమ్మ రంబ బాయ్‌ ఆత్మహత్య చేసుకొని మరణించిన బాధాకరమైన ఘటన చోటు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మరణానికి ప్రభుత్వమే సంపూర్ణ బాధ్యత వహించాలని ఆయా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్‌ చేశారు. వేదింపులకు పాల్పడిన అధికారుల పైన కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడి సమ్మెపై ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనియెడల భవిష్యత్తులో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు స్వామి,రవి,,బాలరాజు అంగన్వాడీ యూనియన్‌ జిల్లా అధ్యక్షురాలు ఎస్‌ లక్ష్మి,మంజుల, ఆది సులోచన, ప్రతిభ, అరుణ,ప్రతిభ,లక్ష్మి,నాగమణి, భారతి,మంజుల తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- దుబ్బాక: ఆర్టీసీ, ఇతర సంస్థల మాదిరిగానే ఐసీడీఎస్‌లను ప్రభుత్వంలో విలీనం చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్‌ చేశారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఇతర రాష్ట్రాల మాదిరిగా గ్రాడ్యువిటీ చెల్లించాలన్నారు. శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్‌ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు గోపాలస్వామి మద్దతు తెలిపి మాట్లాడారు. ఐసిడిఎస్‌ ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం శీతకన్ను వేస్తుందని, వీటిని మూసివేయాలన్న కుట్రలో భాగంగానే ఐసిడిఎస్‌ ల కిచ్చే నిధుల్ని తగ్గిస్తుందని ధ్వజమెత్తారు. బడ్జెట్‌ ను పెంచి రూ.26 వేల కనీస వేతనాన్ని అందించాలన్నారు. రిటైర్మెంట్‌ బెనిఫిట్‌ ల కోసం అడిగితే బిక్షం వేసిన మాదిరిగా ప్రకటించారని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.అధికారికంగా మంత్రులు చెప్పింది ఒకలా, జీవోలో ప్రకటించింది మరోలా ఉందని ఇది మోసపూరిత ప్రకటన అని మండిపడ్డారు.

టీచర్లకు రూ.10 లక్షలు ,ఆయాలకు రూ.5 లక్షల రిటైర్మెంట్‌ బెనిఫిట్‌ ను ప్రకటించాలని డిమాండ్‌ చేశారు.చివరి నెల వేతనంలో సగం వేతనం పెన్షన్‌ గా అందించాలన్నారు. అంగన్వాడీ ల డిమాండ్లను సాధించేవరకు పోరాటం కొనసాగుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. నాయకులు ఎండి సాధిక్‌, అంగన్వాడీ యూనియన్‌ జిల్లా కోశాధికారి జి. పద్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ నర్సాపూర్‌

సమస్యలు పరిష్కరించాలని గత ఆరు రోజుల నుంచి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో. శనివారం నర్సాపూర్‌ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్‌ కార్యాలయాన్ని ముట్టడించారు. ప్రభుత్వం ఇప్పటి కైనా స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. అంతకుముందు సమ్మె చేస్తున్న ఎంపీడీవో కార్యాలయా ఆవరణలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్‌ రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, అంగన్వాడి టీచర్‌ అండ్‌ హెల్పర్‌ యూనియన్‌ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ పాల్గొన్నారు.





నవతెలంగాణ
సంగారెడ్డి
ఆదివారం | 17 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

మంత్రి హరీశ్‌రావును కలిసిన కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును బీఆర్ఎస్ సీనియర్ నేత, కౌన్సిలర్ చంద్రారెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పటాన్చెరువు నియోజకవర్గంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బీసీబంధు, మైనార్టీ బంధు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరవ్వగా.. కౌన్సిలర్ కలిశారు. ఆయనవెంట బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గొల్ల, కురుమల ఆర్థికాభివృద్ధికి కృషి



నవతెలంగాణ-జహీరాబాద్

గొల్ల కురుమల సంక్షేమానికి, వారి ఆర్థికాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండలంలోని శఖాపూర్ గ్రామంలో 10 యూనిట్ల గొర్రెలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలకు అండగా.. కులవృత్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నా రన్నారు. అందులో భాగంగానే గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు తట్టు నారాయణ, పట్టణ అధ్యక్షుడు సయ్యేద్ మొహియుద్దిన్, మాజీ ఆత్మ చైర్మెన్ విజయ కుమార్, మొగుడంపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు నారాయణ యాదవ్, మాజీ జెడ్పీటీసీ మాణిక్యమ్మ, పీఏసీఎస్ చైర్మెన్ మచ్చేందర్, జహీరాబాద్ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు శెట్టి రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

సోలక్‌పల్లికి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని సోలక్‌పల్లికి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు లభించింది. ఈ మేరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా సోలక్‌పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్‌రెడ్డి శనివారం అవార్డు అందుకున్నారు. సంగారెడ్డి జిల్లాలో 15 ఉత్తమ గ్రామపంచాయతీల జాబితాలో తమ గ్రామం నిలవడం ఆనందంగా ఉందంటూ పంచాయతీ పాలకవర్గానికి, మండల అధికారులకు, కార్యదర్శి రామ్ చరణ్‌కు ఎంపీడీవో రాములుకు, ఎంపీఓ సంతోష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బొంతపల్లికి స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని బొంతపల్లికి స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డు దక్కింది. ఈ మేరకు పటాన్చెరువు జీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో సర్పంచ్ ఆలేటి నవీన శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్‌కు మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా అవార్డును శనివారం అందజేశారు. జిల్లా పంచాయతీ అధికారులు ఎంపీడీవో, ఎంపీఓ దయాకర్‌రావు, సర్పంచ్ ఆలేటి నవీన శ్రీనివాస్ రెడ్డిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

గడ్డపోతారం అక్రమలపై జిల్లా అధికారులకు ఫిర్యాదు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలో జరుగు తున్న అక్రమాలపై శనివారం జిల్లా పాలనాధికారి, జిల్లా పంచాయతీ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. గడ్డపోతారం గ్రామపంచా యతీ పరిధిలో అక్రమ వెంచర్ల నిర్వహణ, ఇంటి నిర్మాణాలు లేకుండానే ఇంటి నెంబర్లు, పర్మిషన్లు, అక్రమంగా రిజిస్ట్రేషన్లు తదితర వ్యవహారాలపై విచారణ జరిపి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్టు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,ఎంపీ బాలయ్య, నాగరాజు,అ గ్రహారం రాములు, అగ్రహారం శంకర్,వీరేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని 108 మంది కానిస్టేబుల్స్‌కు పదోన్నతి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, మల్టిజోన్-II, హైదరాబాద్ ఉత్తర్వుల ప్రకారం జిల్లాకు చెందిన 108 మంది కానిస్టేబుల్స్ కు హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి కల్పిస్తూ సంగారెడ్డి జిల్లా ఎస్పీ రమణకుమార్ ఉత్తర్వులు వెలువరించారు. సుదీర్ఘ సర్వీసులో ఎలాంటి రిమార్క్ లేకుండా భాధ్యతను నిర్వర్తించి, హెడ్ కానిస్టేబుల్స్‌గా పదోన్నతి పొందడం పట్ల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

హెటిరో యూనిట్ -1లో స్వల్ప అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఖాజీపల్లి పారిశ్రామికవాడలోని హెటిరో పరిశ్రమ యూనిట్-1లో శనివారం మధ్యాహ్నం హెచ్‌బ్లాక్ బయట మోటార్ కాలిపోవడంతో.. స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే పరిశ్రమ సిబ్బంది అప్రమత్తమై మంటలను ఆర్పి వేశారు.

సెయింట్ ఆంథోనీస్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం ఇనిషియమ్ నూతన విద్యార్థుల ఫ్రెషర్స్ డే, వార్షికో త్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల ఫౌండర్, డైరెక్టర్ ఈదర సాల్మన్ రెడ్డి, విశిష్ట అతిథిగా అకాడమిక్ డైరెక్టర్ ఈదర విజయ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ జవహర్, అకాడమిక్ కౌన్సిలర్ కృష్ణకుమారి హాజరయ్యారు. 2020 నుండి 2023 వరకు మూడు బ్యాచుల్లో డిగ్రీ ఉత్తీర్ణులైన వారికి పట్టా సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. సీజీపీఏ 9.0, ఆ పైన మార్కులు వచ్చిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. 2023 మొదటి సంవత్సరపు విద్యార్థులకు స్వాగ తం పలికారు. మిస్ ఫ్రెషర్ సెలక్షన్ మిస్ బోల్డు(ధైర్యవంతురాలు) సెలక్షన్ మిస్ బ్యూటీ క్లెవర్ తెలివిగల అమ్మాయి సెలక్షన్, మిస్ బ్యూటీ స్మైలీ అందమైన దరహాసం సెలక్షన్ తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సాల్మన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టంతో చదివితే ఏదైనా సాధించవచ్చునన్నారు. ఉన్నత స్థాయిలో విద్యార్థులు నిలిచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి కాంగ్రెస్ విజయభేరికి తరలిరండి



నవతెలంగాణ-పటాన్‌చెరు

నేడు తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ విజయభేరికి పటాన్ చెరు నియోజకవర్గం నుండి భారీగా తరలిరావాలని పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందుమూల సఫావనదేవ్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్యూరి నరసింహారెడ్డి, శ్రీశైలంలతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలు రెండు పర్యాయాలు నమ్మి ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టం కడితే ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కాస్త అప్పుల ఊబిలోకి నెట్టి ప్రజలపై ఆర్థిక భారం మోపిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. ఈసారి తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుతున్నారని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మను మరవబోరన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే పటాన్‌చెరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రామచంద్రపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలు దేరనున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఆ బంధు.. ఈ బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మభ్య పెడుతున్నదని విమర్శించారు. ఈసారి కేసీఆర్‌కు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నేడు జరిగే విజయభేరికి పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సంజీవరెడ్డి, జహంగీర్, కిషన్, పవన్ లు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం.. మట్టి విగ్రహాలను పూజిద్దాం



నవతెలంగాణ-మునిపల్లి

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మునిపల్లి మండల లోని మల్లారెడ్డిపేట ప్రాథమి క పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయకుడిని తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రసాయనాలతో తయారుచేసిన వినాయకుల వల్ల పర్యావరణ, జల కాలుష్యం పెరుగుతుందని.. దీంతో జలాశయాల్లోని జంతువులకు హాని కలిగే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి మట్టి వినాయకుడినే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించివిద్యార్థుల్లో అవగాహన కల్పించారు.

కేసీఆర్ పాలన కావాలా.. రౌడీల పాలన కావాలా

- ప్రజలే ఆలోచించుకోవాలి
- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు
- సింగూరు ప్రాజెక్టులో 60 లక్షల చేప పిల్లలు, 60 లక్షల రొయ్య పిల్లల వదిలిన మంత్రి



నవతెలంగాణ-పుల్కల్

'ప్రజల సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా.. లేక రౌడీల పార్టీ అయినా కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా.. మీరే ఆలోచించుకోవాలి' అని ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లాలోని పుల్కల్ మండల పరిధిలో గల సింగూరు ప్రాజెక్టులో 60 లక్షల చేప పిల్లలు, 60 లక్షల రొయ్య పిల్లలను మంత్రి శనివారం వదిలారు. అనంతరం బస్వాపూర్ గ్రామ శివారులో సింగూరు పెద్ద కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అక్కడినుండి బస్వాపూర్ శివారులోని ఏఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు ద్వారా రూ.15 వేల కోట్లను రైతుల కోసం మంజూరు చేశారన్నారు. వికలాంగులకు రూ.4016 పెన్షన్ ఇస్తూ.. వారికి అండగా నిలుస్తున్నావన్నారు. అనంతరం పుల్కల్ మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో 410 మందికి ఇనాం భూముల పట్టా సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే పుల్కల్ మండలంలో 53 మందికి మైనార్టీబంధు చెక్కులను అందజేశారు. జీవో 58, 59 ప్రకారం పలు గ్రామాలలోని నిరుపేదలకు గృహలక్ష్మి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగూరు ప్రాజెక్టు నీరు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజల జన్మ హక్కు అన్నారు. ఈ నీటిని కుడి, ఎడమ కాలువల ద్వారా లక్షల ఎకరాల్లో పంటలకు అందజేస్తామన్నారు. కావున ప్రజల సంక్షేమం కోసం పనిచేసే పార్టీని రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రాన్ని గత 60 ఏళ్ళుగా పాలించిన పాలకులు చేయలేని అభివృద్ధి కేవలం 9 ఏండ్లలో బీఆర్ఎస్ చేసి చూపెట్టిందన్నారు. ఎన్ని కుతంత్రాలు పన్నినా.. తెలంగాణలో మళ్లీ గులాబీ జెండా రెపరెపలాడుతుందన్నారు. కార్యక్రమంలో ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి, జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, ఎంపీపీ చైతన్య విజయ భాస్కర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు మాచర్ల విజయ్‌కుమార్, ఉపా ధ్యక్షులు కృష్ణయ్య రాయపాడు గ్రామాధ్యక్షులు రాజు, ఆత్మ కమిటీ మండలాధ్యక్షులు యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-కంది

మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి హరీశ్‌రావు అన్నారు. మండలంలోని కంది, చిమ్నపూర్ గ్రామ శివారులోని పాత చెరువులో శనివారం దాదాపు 92వేల చేప పిల్లలను మంత్రి చెరువులో వదిలారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అడిషనల్ కలెక్టర్, జిల్లా ఎస్పీ రమణ కుమార్, ఎమ్మెల్సీ సత్యనారాయణ, భూపాల్ రెడ్డి, తహసీల్దార్ విజయ లక్ష్మీ, బీఆర్ యస్ నాయకులు క్రిష్ణ గౌడ్,ఖాజా ఖాన్, నందా కిషోర్, గ్రామ సర్పంచ్ విమల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మొద్దు



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని మల్కాపూర్ గోకుల్ ఫంక్షన్‌హాల్‌లో అర్హులైన లబ్ధిదారులకు రూ.1,00,116 విలువ కలిగిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు మంత్రి హరీశ్‌రావు అందజేశారు. వికలాంగులకు పెంచిన నూతన పెన్షన్ పత్రాలను, సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముస్లింలకు, క్రైస్తవులకు వేర్వేరుగా ఆరు ఎకరాల స్మశాన స్థలాలను కేటాయించినట్టు తెలిపారు. మైనార్టీలకు ఆర్థిక సాయాన్ని అందిస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్నికల ముందు వచ్చి.. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు మాయమాటలు చెబుతారని.. వారి మాటలు నమ్మొద్దన్నారు. టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి నీరు అందిస్తున్న ఘనత కేసీఆర్‌దే అన్నారు. అందుకే ప్రజలను కేసీఆర్‌ను రెండోసారి ఆశీర్వదించారని.. మూడో సారి కూడా ఆశీర్వదించాలని కోరారు. అనంతరం మంత్రి చేతుల మీదుట ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును హరిదాస్పూర్ సర్పంచ్ షఫీ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సత్యనారాయణ, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ బిక్షపతి, జైపాల్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మెన్ విజయేందర్‌రెడ్డి, ఆర్.వెంకటేశ్వర్లు, రషీద్, లాడే మల్లేశం, మల్ల గౌడ్ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరగాలి

- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగటానికి వీల్లేదు
- జిల్లా ఎస్పీ రమణ కుమార్



నవతెలంగాణ-సంగారెడ్డి

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగటానికి వీల్లేదని.. ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్ అన్నారు. ఈనెల 18న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం, అదేవిధంగా 28న ఈద్ మిలాద్ న్ నబీ పండగలు ఉన్నందున ఆయా పండుగలను ప్రజలు మతసామరస్యంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఎవరైనా మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసినా, లేదా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినా సహించేది లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేయాలనుకునేవారు https://policeportal.tspolice.gov.in అనే లింక్ ద్వారా పోలీసు వారికి తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలన్నారు. ఈ లింకులో సూచించిన వివరాలు పొందుపరిచిన అనంతరం, పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూ రు చేస్తుందని.. తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రహదారులపై, ప్రజలు తిరిగే రోడ్లపై, కాలిబాటల పైన విగ్రహాలు ప్రతిష్టించొద్దన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొనే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం తగినంత దూరంలో, నిర్దేశించిన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకునే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ శాఖ నుండి ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలిలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకుని, నాణ్యతతో కూడిన మండప నిర్మాణం చేపట్టా లన్నారు. మండపాల వద్ద మైకులు, స్పీకర్లను తక్కువ సౌండ్ తో.. రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియో గించాలన్నారు. ముఖ్యంగా భారీ శబ్దంతో ఉండే లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాట్లకు అనుమతి లేదన్నా రు. నిబంధ నలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల వద్ద, ప్రార్థనా మందిరాల వద్ద పెద్ద శబ్దాలతో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయొద్దన్నారు. రాత్రి సమ యంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లు మండపం వద్దే ఉండే విధంగా చూసుకోవాలన్నారు. మండపాల వద్ద టపాకాయలను, మందుగుండు సామాగ్రిని ఉంచొద్ద న్నారు. మండపాల వద్ద కరెంట్ పోయినా, ఇబ్బంది లేకుం డా ఎమర్జెన్సీ ల్యాంప్ అందు బాటులో ఉంచుకోవాల న్నారు. మండపాల వద్ద వీడియో రికార్డింగ్ కోసం సీసీ టివి కెమెరా లను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద లక్కీ లాటరీ లేదా బలవంతపు చందాలు చేపటొద్దన్నారు. మండపం దగ్గర మత్తు పదార్థాలు సేవించడం, జూదం ఆడటం, ఇతర అసాంఘిక కార్యక్రమాలు చేయకూడదన్నారు. అలా ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక బస్తాలను, నీటి డ్రమ్ములను అగ్ని నిరోధకంగా అందుబాటులో ఉంచాలన్నా రు. రాత్రి సమయంలో తనిఖీ చేయడానికి వచ్చే పోలీస్ అధికారులకు మండల వాలంటీర్లు సహకరించాలన్నారు. మట్టి వినాయక విగ్రహాలను పెట్టడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అత్యవసర సమయంలో, ఏదైనా సమాచారం ఉన్నా డయల్ 100 కు గాని, సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

ఎంపీ ఆధ్వర్యంలో నేడు మెగా ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బి.బి పాటిల్ ఫౌండేషన్ సౌజన్యంతో నేడు(ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్టు రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, రాములు నేతలు తెలిపారు. ఈ హెల్త్ క్యాంపులో కంటి పరీక్షలు, గుండె పరీక్షలు, ప్రెగ్నెన్సీ పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు పరీక్షలు, రక్త పరీక్షలు జనరల్ ఫిజీషియన్ ఫిజియోథెరపీ మొదలగునవి చేయడమే కాకుండా చికిత్స కూడా అందిస్తారన్నారు. ఉచితంగా మందులు కూడా ఇస్తారన్నారు. ఈ మేరకు క్యాంపు ఏర్పాట్లను జహీరాబాద్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ అస్లాం ఫారుకి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జహీరాబాద్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ మొహమ్మద్ జాంగిర్, మోతీరాం రాథోడ్, మహమ్మద్ అబ్దుల్లా, బిబి బాటిల్ సేవాదళ్ అధ్యక్షులు విజయ్ రాథోడ్‌లతో కలిసి శనివారం పరిశీలించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



సైన్స్‌తోనే దేశాభివృద్ధి..

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సైన్స్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని.. విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కార్పొరేటర్ విజయ లక్ష్మి అన్నారు. జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం ఘన ంగా జరిగిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిది; గా హాజరై.. రిబ్బన్ కట్ చేసి సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా విజయ లక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులు ఆలోచనలకు, సృజనాత్మకతకు పదును పెడితే అద్భుతాలు సృష్టించవచ్చు అన్నారు. విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శ నలో సైన్స్, సోషియల్ ప్రాజెక్టులు, ఆర్టిఫీషియల్ ప్రాజెక్టు,ఎర్త్ ఆఫ్ రొటేషన్, చంద్రయాన్ 3, ఫైర్ అలారం,సేవ్ ఎర్త్, ఓజోన్ లేయర్ తదితర ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శనను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ సతీష్ కుమార్, సహ వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ స్మిత భోగరాజు, వైస్ ప్రిన్సిపాల్ నాగమణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరలుఉ పాల్గొన్నారు.

ఓజోన్ పొరను కాపాడుకోవాలి



నవతెలంగాణ-సదాశివపేట

జీవరాశికి రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొరను కాపాడుకోవాలని సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎకో క్లబ్ కన్వీనర్ మరియు వృక్ష శాస్త్ర సహాయాచార్యులు డా. కే. అనూరాధ అన్నారు. అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం దినోత్సవం సందర్భంగా కళాశాలలో వృక్షశాస్త్ర విభాగము మరియు ఎకో క్లబ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రతీ యేడు సెప్టెంబర్ 16ను అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవంగా నిర్వహిస్తున్నార న్నారు. ఓజోన్‌కు ఏర్పడిన రంధ్రం కారణంగా కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేసిందన్నారు. రసాయన శాస్త్ర అతిథి అధ్యాపకులు శంకరయ్య ప్రసంగిస్తూ.. సూర్యుని నుంచి వెలువడే కిరణాలు నేరుగా భూమిపై పడకుండా అందులో ఉండే అతినీలలోహిత కిరణాలను ఓజోన్ పొర సంగ్రహించి, ప్రాణకోటికి వాటిల్లే ముప్పు నుంచి కాపాడుతున్నదన్నారు. కాబట్టి దానిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. మోటారు వాహనాలు పెరగడం, పరిశ్రమల కాలుష్యం, అధిక శాతం మంది ఏసీలను వినియోగించడం వలన ఓజోన్ పొర క్షీణించిపోతోందని ఆంగ్ల భాషోపన్యాసకులు వినాయక కుమార్ ఆందోళన వ్యక్తం చేసారు. అడవుల నరికివేతను పూర్తిగా నిలిపివేయడం, మొక్కలను పెంచడం, యంత్రాల నుంచి వినాశకర వాయువులను విడుదల చేస్తున్న పరిశ్రమల రక్షణ చర్యలు చేపట్టడం వలన ఓజోన్ పొరను కాపాడుకోగలమని అర్థశాస్త్ర సహాయాచార్యులు డాడి పద్మ చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జోగిపేట : స్థానిక నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సందర్భంగా.. పర్యావరణ స్నేహపూర్వక మట్టితో చేసిన వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించాలని వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ



సదస్సులో విద్యార్థులు వినాయకుడి ప్రతిమలను మట్టితో తయారు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.పి. అడవి రాజు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని అనునిత్యం కాపాడుకోవాలని.. అందులో భాగంగానే మట్టి విగ్రహాలనే పూజించాలన్నారు. తద్వారా కాలుష్య రహిత వాతావరణాన్ని ఏర్పరచుకోగలమని వివరించారు. కళాశాల వృక్షశాస్త్ర విభాగ అధిపతి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఆర్.లలిత, ఏ. శైలజలు మాట్లాడుతూ.. కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని.. వాతావరణం కలుషి తమవుతుందన్నారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజిస్తూ.. పర్యావరణ హితానికి పాల్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఏ. గోపాల్ . అన సూర్య, డా.జి. పండరి, శ్రీకాంత్, సుప్రియ, సంధ్య, శ్రీప్రియ, సరిత, రేష్మ దేవి, సంయమి, ఇతర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మెలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు

సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం విరమించబోయేది లేదని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తేల్చి చెబుతున్నారు. గత ఆరు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం మొండిగా వ్యహరిం చడం సరికాదన్నారు. సమ్మెలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయాల ముట్టడి చేపట్టారు. ఇప్పటికూనా ప్రభుత్వం స్పందించి.. తమ యూనియన్లతో చర్చలు జరిపి.. సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.











నవతెలంగాణ-సంగారెడ్డి

సమ్మెలో భాగంగా అంగన్వాడీలు శనివారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి నిర్వహించారు. ఈ ముట్టడిలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్‌కు రూ.10 లక్షలు, ఆయాలకు ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. గత ఆరు రోజుల నుండి 70 వేల మంది సమ్మె చేస్తుంటే.. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాల్సింది పోయి బెదిరి ంపులకు దిగడం సరికాదన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. తాళాలు ఇవ్వ కుంటే కఠిన చర్యలు ఉంటాయని ప్రభుత్వం నోటీసులు ఇస్తున్నదని.. చట్ట ప్రకారమే సమ్మె నోటీసు ఇచ్చి సమ్మెలో ఉద్యోగులు ఉంటే ఎలా నోటీసులు ఇస్తారని ప్రశ్నించారు.ఉద్యో గులకు బెదిరిస్తే ఉద్యమం ఉధృతం అవుతుంది తప్పా ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, యూనియన్ అధ్యక్షురాలు శశికళ నాయకులు ఏసుమని, జమున, సంగీత, భ్రమరాంబ, రజిత, నాగరాణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : అంగన్వాడిల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.పాండురంగారెడ్డి అన్నారు. గత 6 రోజులుగా జరుగుతున్న అంగన్వాడీ సమ్మెను శనివారం సందర్శించి సంఘీ భావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ సమ్మె డిమాండ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉన్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక కాంట్రాక్ట్ వర్కర్స్ ఉండరని.. అందరినీ పెర్మనెంట్ చేస్తామన్న ముఖ్యమంత్రి హామీలు గాలికి వదిలేశారన్నారు. అంగన్వాడీ కార్యకర్తలను ఎందుకు పెర్మనెంట్ చేయడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. సెంటర్స్ తాళాలు పగులగొట్టి, సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించడం సరికాదన్నరు. అంగన్వాడీ లకు గ్యారంటీ లేదన్నారు. కాబట్టి వారందరినీ పెర్మనెంట్ చేయాలన్నారు. లేని పక్షంలో కార్మికవర్గంతో కలిసి సమ్మెను మరింత ఉధృతం చేయడంలో సహకారం వుంటుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు సదాశివరెడ్డి, టీచర్లు శోభ, సంతోషి, రూప, సుభద్ర, మంజుల, ప్రమీల, ఆయాలు శారద, నాగమణి, మనెమ్మ, సంతోష, అమెనబెగం, లక్ష్మి, గీత పాల్గొన్నారు.

జహీరాబాద్ : సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. కాగా ఎమ్మెల్యే అక్కడ లేకపోవడంతో.. అక్కడున్న వారికి వినతిపత్రం ఇచ్చి.. ఎమ్మెల్యేతో ఫోన్‌లో తమ సమస్యలను వివరించారు. అనంతరం గ్రౌండ్‌లో బతుకమ్మ ఆడారు. ప్రభుత్వం బేషజాలకు పోకుండా తక్షణమే అంగన్వాడిల సమస్యలను పరిష్కరించా లని మహిపాల్ డిమాండ్ చేశారు. రూ. 26,000 వేతనం ఇవ్వాలన్నారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని.. అందుకు ఎమ్మెల్యేలు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జహీరాబాద్ ప్రాజెక్టు అధ్యక్షురాలు శోభ, వివిధ సెక్టార్ల నాయ కులు విజయలక్ష్మి గౌరమ్మ నాగమణి, అమృత, అక్క మాదేవి, స్వరూప, మల్లమ్మ జగదాంబ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం అందోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించాలని గత ఆరురోజులుగా ఉద్యోగులు చేస్తున్నా.. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యహరించిడం సరికాదన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు అరుణ, ఇందిరా, శేకమ్మ, లక్ష్మీ, హిమబిందు, రమ కల, శోభారాణి, సుమిత్ర, సావిత్రి, ప్రమీల, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : ఆరోరోజు కండ్లకు గంతలు కట్టుకుని అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను ఆపబోమన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

● సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం



నవతెలంగాణ-మెదక్ : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం పేర్కొన్నారు. శనివారం మెదక్ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు, జిల్లా వైద్యారోగ్య శాఖలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 28 వేలకు పైగా ఆశ వర్కర్లు పనిచేస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆశాలు గ్రామాలలో గర్భిణీ బాలింతలు, చిన్నపిల్లలు, ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వం పని భారం పెంచుతూ ఒత్తిళ్లకు గురి చేస్తుందన్నారు. కరోనా కష్ట కాలంలో ఆశ వర్కర్లు సేవలందించారని నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తెలిపారు. ఆశాల వేతనాలు సరిపోవడం లేదన్నారు. ఆశాలకు రూ. 18 వేలు చెల్లించాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల సెప్టెంబర్ 25 నుంచి సమ్మె బాట పడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నేడు మెదక్ పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ కోత

మెదక్ పట్టణ ట్రాన్స్‌కో ఏఈ జావేద్

నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్తు కోత విధించనున్నట్లు మెదక్ పట్టణ ట్రాన్స్‌కో ఏఈ జావేద్ శనివారం తెలిపారు. జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా పాత విద్యుత్తు స్తంభాలు తొలగించి వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్తు తీగలు సరి చేయడం ఆయా పనుల నిమిత్తం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాబాకాలనీ, మీరాకాలనీ, వడ్డెర కాలనీ, దుర్గాకాలనీ, ద్వారక కాలనీ, నల్లపోచమ్మ కాలనీల్లోని ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు మార్పు, వైర్లు కొత్తవి వేయడం వంటి తదితర పనుల నిమిత్తం ఆదివారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ చేపడుతున్నందున విద్యుత్తు స్తంభాల తొలగింపు కొత్తవి ఏర్పాటు చేయడం వైర్లు మార్పు చేయడం తదితర పనుల వల్ల కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈ విషయంలో ప్రజలు సహకరించాలని కోరారు.

ఎరువుల విక్రయాలు ఆన్లైన్‌లో పొందుపరచాలి

● జిల్లా కలెక్టర్ రాజర్షిషా

నవతెలంగాణ-పాపన్నపేట



ఎరువుల ప్రతి విక్రయాలను ఆన్లైన్లో పొందుపరచాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం ఆయన కొత్తపల్లి రైతు సేవా సహకార సంఘం ఎరువుల, పాపన్న పేట ఆగ్రో ఎరువుల విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో యూరియా విక్రయాల నమోదు, స్టాక్ రికార్డులను పరిశీలించారు. ప్రతి విక్రయంపై రైతులకు రశీదుతో పాటు ఆధార్ కార్డు, లేదా థంబ్, మొబైల్ ఓటి పి ద్వారా విక్రయాల నమోదు చేయాలని సూచించారు. కొత్తపల్లి విక్రయ కేంద్రంలో 12.75 టన్నుల వ్యత్యాసంపై అరా తీయగా రైతులకు విక్రయించిన ఎరువుల నమోదులో నెట్ వర్క్ లేక పోవడంతో విక్రయాల నమోదు కాలేదన్నారు. దీంతో 12.75 టన్నుల యూరియా బస్తాల వ్యత్యాసం వస్తుందని సొసైటీ చైర్మన్ రమేష్ సూచించడంతో యూరియా విక్రయాల నమోదులో వ్యత్యాసం ఉంటే కేంద్రప్రభుత్వం యూరియా స్టాక్ కేంద్రాల్లో ఉందని కేయించదని తెలిపారు. విక్రయించిన యూరియా బస్తాల నమోదును ఆన్లైన్లో తప్పకుండా పొందుపరచాలని సూచించారు. యూరియా విక్రయాలలో రైతులకు అధిక ధరలు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కొత్తపల్లి సహకార సంఘాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు చైర్మన్ రమేష్ గుప్తా శాలువాతో సత్కరించారు. కొత్తపల్లి సహకార సంఘం చైర్మన్ అధ్వర్యంలో ఎంతో అభివృద్ధి బాటలో పయనిస్తోందని కితాబునిచ్చారు. సహకార సంఘ సభ్యులకు లక్ష రూపాయల లోపు 121మంది రైతులకు రైతు రుణమాఫీ రాలేదని సూచించడంతో వెంటనే స్పందించిన కలెక్టర్ బ్యాంకు అధికారులకు చరవాణిలో మాట్లాడి రైతులకు రుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని సూచించారు. అయన వెంట మెదక్ డివిజన్ ఎడిఎ విజయ నిర్మల, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, కొత్తపల్లి సంఘం చైర్మన్ రమేష్ గుప్తా, ఎఒ నాగం కృష్ణ, ఎంపి ఇఒ లక్ష్మీకాంత్ రెడ్డి, ఎ ఇఒ జనార్ధన్ తదితరులు ఉన్నారు.

ఎన్నికలపైన విద్యార్థులకు నాటిక పోటీలు

నవతెలంగాణ-చేగుంట



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులకు శనివారం ఎన్నికల గురించి నాటిక, సాంగ్, పద్యం పోటీలను నిర్వహించారు. నార్సింగి, చేగుంట మండలంలోని విద్యార్థులకు నిర్వహించిన ఈ పోటీలలో పోటీలు నాటికలో మొదటి బహుమతి తెలంగాణ మోడల్ స్కూల్, రెండో బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మూడవ బహుమతి వడియారం జెడ్పీహెచ్ఎస్, సాంగ్ , పద్యంలో మొదటి బహుమతి కేజీబీవీ చేగుంట, రెండవ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మక్కారాజ్ పేట్, మూడో బహుమతి తెలంగాణ మోడల్ స్కూల్ చేగుంట గెలుపొందారని నిర్వాహకులు అల్లం ఆంజనేయులు, రావుల వెంకటేష్ తెలిపారు. జడ్జిలుగా సుమతి, చల్లా రామకృష్ణ శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, రమాదేవి, ప్రణయ్, మనోహర్ రావు, గిరిజ, రమేష్, తిరుపతి పాల్గొన్నారు.

వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

నవతెలంగాణ -పాపన్నపేట



నిబంధనలకతీతంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పాపన్నపేట ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం మండల కేంద్రమైన పాపన్నపేట శివారులో వాహన తనిఖీ నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించడంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ తదితర అన్ని పేపర్లు కలిగి ఉండాలని సూచించారు. సంబంధిత కాగితాలు లేకుంటే వాహనం నడిపే వారితోపాటు ఇతరులకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఖచ్చితంగా సంబంధిత కాగితాలు తీసుకోవాలని ఆయన సూచించారు. లేకుంటే నిబంధన ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు

నిజాంపేటలో స్వచ్ఛభారత్

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఎంపీటీసీ లహరి గ్రామ కార్యదర్శి నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించారు. 10వ వార్డులో తిరుగుతూ తడి చెత్త పొడి చెత్తను సేకరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలందరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలన్నారు. "గర్ బెజ్ ఫ్రీ ఇండియా" గల్లీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 2వ తేది వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సంధ్య, ఏఎన్ఎం అనురాధ, గ్రామ కార్యదర్శి నర్సింలు, కారోబార్ కొండల్ రెడ్డి, ఆశా వర్కర్లు బండారి లక్ష్మీ, కొమ్మట బాలమణి, బండారి అనిత, వివోఎ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రూ.30 లక్షలతో సీసీ రోడ్డు పనులు

నవ తెలంగాణ-టేక్మాల్



మండల పరిధిలోని కాదూర్ గ్రామంలో రూ.30 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో సీసీ రోడ్లు మురికి కాలువలు నిర్మాణం చేపట్టామని ఉప సర్పంచ్ తెలిపారు. శనివారం సిసి రోడ్ ప్రారంభం అనంతరం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సహకారంతో ఈ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి కీర్తి రెడ్డి, భాస్కర్, చింత రవి, వీరన్నలు ఉన్నారు.

ఎంపీపీ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో శనివారం ఎంపీపీ సబిత ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు గ్రామాల సర్పంచులు, పలు శాఖల అధికారులు హాజరయ్యారు. వివిధ గ్రామాల సమస్యలపై చర్చించారు. వ్యవసాయం, ఎలక్ట్రిసిటీ, హాస్పిటల్, మిషన్ భగీరథ, ఐకెపి సమస్యలపై చర్చించారు. ఎంపీపీ సబితా మాట్లాడుతూ ఐకెపి సీసీలు వారికి నచ్చిన వారికి మాత్రమే లోన్లు ఇప్పిస్తున్నారని, మిగతా వారిని అసలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం తరఫున వచ్చే లోన్లు తీసుకుంటూ ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనక పోగా, దానికి బదులుగా మాకు అనుమతి లేదని చెప్పడం సమంజసం కాదన్నారు. ఇటువంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం అయితే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్ మేరీ, తహసీల్దార్ షేక్ కరీం, ఎస్సై అహ్మద్ మోహిఉద్దిన్, కో ఆప్షన్ సభ్యుడు ఇలియాస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీలో ఘనంగా ప్రపంచ ఓజోన్ దినోత్సవం

నవతెలంగాణ-మెదక్ టౌన్



ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష, జంతు, రసాయన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో అవగా హన సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ గణపతి తెలిపారు. ఈ భూమిపై నివసించే సకల ప్రాణ కోటికి జీవనాధారం ఓజోన్ పొర అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలని మొక్కలను నాటి సంరక్షించాలని తద్వారా ఓజోన్ పొర రక్షించబడుతుందని వివరించారు. కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ దినకర్, మురళి, వేణుగోపాల్, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సభను జయప్రదం చేయాలి

● బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి
● ఆరు అంశాలపై ప్రస్తావించనున్న సోనియా గాంధీ
● నియోజకవర్గం నుంచి 10 వేల మందిని తరలిస్తాం
● టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మెదక్ నియోజకవర్గ ఇంఛార్జి ఇంద్రకరణ్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

తుక్కుగుడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ జయభేరి సభను జయప్రదం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మెదక్ నియోజకవర్గ ఇంఛార్జి ఇంద్ర కరణ్ రెడ్డి కోరారు. శనివారం మెదక్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కంఠరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. తొమ్మిదేళ్లలో ఎంత మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారని, కొన్ని చోట్ల ఇచ్చిన డబుల్ బెడ్ రూం ఇండ్లు శిథిలావస్థకు చేరి కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని విమర్శించారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా సొంత స్థలాలు ఉన్నవారికి ఆర్థిక సహాయం అందజేస్తామని చెప్పి ఇప్పటికీ అమలు కాకపోవడం బాధాకరమైన విషయమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను తెలియజేసేందుకు తుక్కుగుడలో నిర్వహిస్తున్న విజయభేరి సభలో పాల్గొని ఆరు అంశాల గూర్చి ప్రస్తావించనున్నట్లు తెలిపారు. ఈ సభకు నియోజకవర్గం నుంచి 10 వేల మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి మామిడ్ల ఆంజనేయులు, కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గూడూరి ఆంజనేయులు, మండల అధ్యక్షులు లక్కరి శ్రీనివాస్, మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, శ్యామ్ సుందర్, మొండి పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట



గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అల్లాదుర్గం సిఐ జార్జ్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు శనివారం పెద్ద శంకరంపేటలోని పోలీస్ స్టేషన్లో హిందూ ముస్లిం సంఘాల పెద్దలకు గణేష్ మండపాల నిర్వాహకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కరెంటు కోసం విద్యుత్ శాఖ అధికారుల పర్మిషన్ కూడా తీసుకోవాలని ఆయన సూచించారు. నిమజ్జన సమయంలో డీజెలకు అనుమతి లేదని. రాత్రి దాదాపు 10 గంటల వరకు నిమజ్జనాలను పూర్తిచేసేలా మండపాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మట్టి వినాయకులను ప్రతిష్ఠించాలన్నారు. నిమజ్జనోత్సవం సమయంలో ముస్లింల పండుగ మిలాద్ ఉన్ నబీ కూడా వస్తుందని ప్రజలందరూ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సునీత, ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు, ఎంపీటీసీలు దత్తు, వీణ సుభాష్ గౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, రైతుబంధు అధ్యక్షుడు సురేష్ గౌడ్, హిందూ ముస్లిం సంఘాల పెద్దలు గణేష్, మండపాల నిర్వాహకులు శంకర్ గౌడ్ పునయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో విలువలు పెంచేలా బోధన చేయాలి

● రెండు కోట్లతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు
● వీఎస్‌టీ ఇండస్ట్రీస్ ఎండి ఆదిత్య దేబ్ గుప్తా

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



విద్యార్థులలో విలువలు పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని వారిని మంచి పౌరులుగా గర్వించే విధంగా తయారు చేయాలని వీఎస్టీ ఇండస్ట్రీస్ ఎండి ఆదిత్య దేబ్ గుప్త పేర్కొన్నారు. రౌండ్ టేబుల్ ఇండియా యొక్క స్థానిక విభాగం, హైదరాబాద్ టైటాన్స్ రౌండ్ టేబుల్ ఛారిటబుల్ ట్రస్ట్, ఇండస్ట్రీస్‌తో కలిసి శనివారం తూప్రాన్, బ్రాహ్మణపల్లిలో కొత్త పాఠశాల భవనాలు, కొత్తగా నిర్మించిన, పునర్నిర్మించిన తరగతి గదులు, టాయిలెట్ బ్లాక్‌లు, ఇతర అధునాతన సౌకర్యాలను ప్రారంభించారు. అనంతరం పాఠశాలల ఆవరణలో మొక్కల పెంపకం డ్రైవ్‌ను ఆయన ప్రారంభించారు. వి ఎస్ టి ఇండస్ట్రీస్ రెండు కోట్ల ఆర్థిక సహాయంతో 4 పాఠశాలల్లో 10 తరగతి గదులు, 3 టాయిలెట్ బ్లాకులను ఏర్పాటు చేశారు. అలాగే ఈ పాఠశాలలకు 60 డ్యూయల్ స్కూల్ బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా వి ఎస్ టి ఇండస్ట్రీస్ ఎండి ఆదిత్య దేవ్ గుప్త మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా చేపట్టే కార్యక్రమాలు వచ్చే 25 సంవత్సరాల కాలంలో 7500 మంది విద్యార్థుల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. విద్యలో పెట్టుబడి పెట్టడం మన సమాజ భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిదన్నారు. విద్యలో, అంతకుమించి రాణించే సాధనాలతో వారిని సన్నద్ధం చేస్తుందన్నారు. ఈ సౌకర్యాలన్నిటిని వి ఎస్ టి ఇండస్ట్రీస్ లిమిటెడ్, వీణ ఆదిత్య దేబ్ గూప్త, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అనీష్ గుప్తా, అమిత్ అరోరా చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్‌తో కలిసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, పదవ వార్డ్ కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, రౌన్డ్ ఇండియా ప్రతినిదులు కృష్ణ సుధీర్ దోగిపర్తి, విక్రాంత్ హనుమంతు, అంకిత్ సేథి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ నీలకంఠ, ఎంపీడీవో జగదీశ్వర్ చారి, ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. చాలా కీలకమైన వృత్తి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. అన్ని రంగాలలో విద్యార్థినీ విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే ఘనత ఉపాధ్యాయులకే దక్కుతుందన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ టీచరే కాకుండా ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా అనేక పదవులను అనుభవించారని. వృత్తిరీత్యా సంస్కారం రీత్యా సర్వేపల్లి మహోన్నతుడని కొనియాడారు. అనంతరం చిన్నారులచే నృత్య ప్రదర్శన కార్యక్రమాలు చేపట్టారు. మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 16 మంది ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. చిన్నారుల నృత్యాలకు పలువురు పరవశించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లహరి రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, మహేందర్, ప్రభాకర్, దేశపతి మోహన్, జయరాములు గౌడ్, ఉమ్లా నాయక్, గోపాల్, ఉమామహేశ్వర్, నాగరాజు, బాలయ్య,శ్రీనివాస్, మంజుల, రజిని, సంధ్య, ప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి, దయాకర్, మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సమస్యలపై స్పందించని మున్సిపల్ కౌన్సిల్

● గుంతలమయంగా రోడ్లు
● సాయినగర్ కాలనీలో సమస్యల వెల్లువ
● పీసీసీ నేత మ్యాడమ్ బాలకృష్ణ



నవతెలంగాణ-మెదక్

సమస్యల వలయంలో కాలనీలు కొట్టుమిట్టాడుతున్నాయని, మున్సిపల్ కౌన్సిల్ పట్టించుకున్న దాఖలాలు లేవని పీసీసీ నేత మ్యాడం బాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని సాయి నగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు కాలనీల్లో రోడ్లు గుంతలమయమైనట్లు తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ చేతకానితనం వల్ల సమస్యలు పెరిగాయని ఆరోపించారు. డ్రైనేజీ సమస్యలు ఎక్కువయ్యాయని, ఫలితంగా దోమలు వ్యాపించి ప్రజలు అస్వస్థతకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఐతారం నర్సింలు, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, విక్రమ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సల్మాన్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భరత్ గౌడ్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సంతప్ప, సంజీవ్, దేవిప్రసాద్, ఎమ్మార్పీఎస్ బాలరాజ్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, చిన్న శంకరంపేట్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాదూర్ నవీన్, మహిపాల్, నవీన్, బాలరాజ్ గౌడ్, కోటిరాజు, మధుసూదన్, రాజు, మధుతారక్, శాలిపేట రాజు, అనిల్, రాజు, జాకీర్, శ్రీకాంత్, జాకార్య అమీర్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలి

● గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు మరోమారు సమ్మెకు సిద్ధం కావాలని గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో కార్మికులతో కలిసి ఆయన మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్మికుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను విస్మరించడంతో తిరిగి అక్టోబర్ 2 నుంచి నిరవధిక సమ్మె చేయాలని రాష్ట్ర జేఏసీ నిర్ణయించిందని పేర్కొన్నారు. అందులో భాగంగా దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్మికులకు సూచించారు. ఈ నెల 20, 21వ తేదీలో మండల కేంద్రాలలో ధర్నాలు, 22, 24 వ తేదీలలో కలెక్టర్ డీపీఓలకు సమ్మె నోటీస్ ఇవ్వడం, 25 నుంచి నుంచి 27వ తేదీ వరకు జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అక్టోబర్ 1న చలో హైదరాబాద్, అక్టోబర్ 2న నిరవధిక సమ్మె చేయాలని రాష్ట్ర జేఏసీ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పోరాట కార్యక్రమాలలో జిల్లాల్లోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరేష్ , శ్రీకాంత్, అంజయ్య రమేష్, రాములు, మహేందర్, సత్యనారాయణ శంకరయ్య , సుశీల, లక్ష్మీ, నరసమ్మ, ఎల్లమ్మ బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తాం

● మంత్రికి తీర్మాన ప్రతులను అందజేసిన మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



సీఎం కేసీఆర్ గజ్వేల్ నుంచే పోటీ చేయాలని, లక్ష మెజార్టీతో గెలిపించే బాధ్యత తమదేనని ఏకగ్రీవంగా తీర్మానం చేసి తీర్మాన ప్రతిని మంత్రి హరీష్ రావుకు అందజేసినట్టు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. తూప్రాన్ అంబేద్కర్ సంఘం, దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున మంత్రి తన్నీరు హరీష్ రావును కలిశారు. శిథిలావస్థలో ఉన్న అంబేద్కర్ సంఘ భవన నిర్మాణం, మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఈ మేరకు మంత్రి హరీష్ రావు రూ. 75 లక్షలను మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, నాయకులు సత్య లింగం, పార్టీ జనరల్ సెక్రటరీ లక్ష్మణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ అశోక్, వార్డు అధ్యక్షులు శ్రీనివాస్, ఆంజనేయులు, అంబేద్కర్ సంగం అధ్యక్షులు నర్సింగరావు, సెక్రటరీ కృష్ణ, నాయకులు ప్రవీణ్, నర్సింలు, దేవయ్య, అనిల్, రాజు, నాగులు దళిత సంఘాలనాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజించాలి

● మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



నవతెలంగాణ-మెదక్

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని ప్రతిష్ఠించి పూజించాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో నాయకులు, కార్యకర్తలకు మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పూజించాలని కోరారు. మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయడంతో కుల వృత్తులపై ఆధారపడిన కుమ్మరులకు ఎంతో సహకారం అందుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 10,000 విత్తన మట్టి విగ్రహాలను పంపిణి చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షులు సోములు, చిన్న శంకరంపేట మండల పార్టీ అధ్యక్షులు రాజు, కల్వకుంట పిఏసిఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, నాయకులు నరసింహులు, స్వామి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి

నవతెలంగాణ-నిజాంపేట



మండలంలోని బచురాజ్‌పల్లి గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వసంత సుగుణ పలు రైతుల పంట పొలాలను పరిశీలించారు. దీనిలో భాగంగా వరిలో మొగి పురుగు ఉధృతి అధికంగా ఉన్నందున దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారిణి కావేరి రైతులు రమావత్ మంగ్యా, తుకారాం పాల్గొన్నారు. నిజాంపేట్ మండలంలోని ఎరువుల దుఖానాలను సందర్శించి, రైతులకు అందుబాటులో సరిపడా ఎరువులు సమకూర్చడం జరుగుతున్నదని తెలిపారు.

పాఠశాలలో విద్యార్థులచే మట్టి విగ్రహాల తయారీ

నవ తెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు శనివారం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు సొంతంగా ప్రతిమలను మట్టితో తయారుచేయడం వలన వారిలో ఆలోచన, ప్రకృతి పరిశీలన,సేకరణ, ప్రేరణ, సృజనాత్మకతా, హస్తకళ ముఖ్యంగా కళానైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయన్నారు. పిల్లలు మానసిక ఆనందం పొందుతారన్నారు. విద్యార్థులు మట్టితో తయారు చేసిన విగ్రహాలు మాత్రమే వాడాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు వాడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి, నర్సింలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్ : మనోహరాబాద్ 132 కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం మండలంలోని గ్రామాలు పరిశ్రమలకు విద్యుత్‌లో అంతరాయం ఉంటుందని మనోహరాబాద్ విద్యుత్ శాఖ ఏఈ కృష్ణ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం 11.00 గంటల నుంచి 4.00 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. మనోహరాబాద్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ముప్పిరెడ్డిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని పరిశ్రమలు, కాళ్లకల్ సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలు, పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం ఏర్పడు తుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కృష్ణ పేర్కొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి

● గౌతోజిగూడ సర్పంచ్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

వర్షాకాలం కావడంతో మలేరియా డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలంతా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని శుభ్రతను పాటించాలని సర్పంచ్ వెంకటేశ్వర్లు. ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్‌లు సూచించారు. శనివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో ప్రజలకు తడి పొడి చెత్తపై, వర్షాలకు డెంగ్యూ మలేరియా వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నందిని వార్డు సభ్యులు పెంటమ్మ, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్, సీనియర్ మేట్ నాగమణి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ



నవతెలంగాణ-వెల్దుర్తి

పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్చార్జి గాలి అనిల్ కుమార్ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను అందుకున్న ప్రతివారు ప్రతిరోజు నిత్యం పూజ చేసి తరించాలన్నారు కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాలకు చేయూతనిస్తుందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.

రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూలిమిట్ట మండలాలతో కూడిన చేర్యాలను రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలో గత ఆరు రోజులుగా చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షలకు శనివారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ విషయమై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.అంతకుముందు చేర్యాల మండల కేంద్రంలో నిర్మిస్తున్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, ఇంటిగ్రేటెడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, ముస్త్యాల బాల నర్సయ్య,ముస్త్యాల కిష్టయ్య, శివగారి అంజయ్య,పెంబర్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

నవతెలంగాణ-తొగుట





సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేస్తున్న సమ్మె శనివారం 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇస్తున్న వేత నాలలో గ్యాస్ బండ కు రూ.12 వందలకు పైచిలు కు, ఇతర వస్తువులకు ఖర్చు పెట్ట వలసిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.పని భారం పెరగడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తి రోగాల బారిన పడుతున్నామని అన్నారు.పెరుగుతున్న ధరల అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పద్మ, విజయ, తారా, వనజా, మమత, విజయ లక్ష్మి, భారతమ్మ, సుమలత, భాగ్యరేఖ తదితరులు ఉన్నారు.

నిర్వాసితులను ఆర్థికంగా బలోపేతం చేస్తాం

- తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

నిర్వాసితులను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేస్తామని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ముత్రాజ్పల్లి లో ఉన్న ఆర్అండ్ఆర్ కాలనీలోని పల్లెపహడ్ గ్రామంలో 14 యూనిట్లను గొల్ల కురుమలకు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమల జీవితాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కోటి కాంతుల నింపారన్నారు, కూలీలను యజమానులుగా మార్చిన పథకం గొర్రెల పంపిణీ పథకం అన్నారు, భారతదేశంలో ఇలాంటి పథకం ఎక్కడ లేదన్నారు, గొర్రెల పంపిణీ పథకంతో లక్షలాదిమంది కి లబ్ది జరిగింది అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల సంపద విపరీతంగా పెరిగిందన్నారు, గతంలో ఇతర రాష్ట్రాల నుండి గొర్లను దిగుమతి చేసుకునే వారమని కానీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ చేరిందన్నారు, గొర్ల పంపిణీ పథకంతో గొల్ల కురుమలు తలెత్తుకొని జీవిస్తున్నారన్నారు, ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల రూపురేఖలు మార్చారన్నారు, కుల వృత్తుల వారికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. కుల వృత్తులకు అందిస్తున్న ఆర్థిక తోడ్పడుతో గ్రామాలు ఆర్థికంగా బలోపేతం అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ జెడ్పిటిసి బాలు యాదవ్ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా,కిషన్ రెడ్డి, యాదవ మహాసభ అధ్యక్షుడు ఎక్కడ దేవి కనకరాజ్, ఉపాధ్యక్షుడు మల్లేష్, ప్రధాన కార్యదర్శి నరేష్, గ్రామ సర్పంచ్ గుగ్లోత్ చిన్నా రజిత, ఉప సర్పంచ్ లలిత నాగరాజు, ఎక్స్ జెడ్పిటిసి రాములు, పల్లె పహడ్ యాదవ సంఘం నాయకులు అరుణ్, నాగరాజు,



ఆంజనేయులు, కొమురయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

పల్లె పల్లెకు ప్రగతి.. ఇంటింటికి సంక్షేమం

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో గౌడ కులస్తులకు కమ్యూనిటీ భవన్ నిర్మాణానికి గాను 15 లక్షల రూపాయలతో మంజూరు అయిన సందర్భంగా గౌడ సోదరులతో సామాజిక భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అహ్మదీపూర్ గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసుకుంటున్నాం అని అన్నారు. పల్లె పల్లెకు ప్రగతి ఇంటింటికి సంక్షేమం పరుగులు పెడ్తున్నదని అన్నారు. గ్రామాల్లో కుల వృత్తులను ప్రోత్సాహము సీఎం కేసీఆర్ సంకల్పం అని ఆదిశగా నిధులు మంజూరు చేస్తూ అన్ని వర్గల వారిని ఆదరిస్తూనే ఆత్మగౌరవానికి ప్రతీకగా కమ్యూనిటీ భవన్స్ కి నిధులు మంజూరు చేస్తూన్నా విషయాన్ని స్పష్టం చేశారు.గత ప్రభుత్వాల హయాంలో ఏళ్ళ తరబడి అన్యాయానికి గురవుతున్నగీతా కార్మికులకు, గౌడ్ కులస్తులను గుర్తించి గౌరవించింది సీఎం కేసీఆర్ ఒక్కరే అని గీతా కార్మికులకు పించన్లు, 6 లక్షల బీమా సదుపాయం కల్పించరాని గుర్తు చేశారు. నాటి ప్రభుత్వల హయాంలో కుల వృత్తుల విధ్వంసం జరిగిందని కల్లు దుకాణాలను మూసివేశారని నేడు గౌడ సోదరులు చెట్టు మీదనుండి ప్రమాదవశాత్తు పడిపోయి మరణిస్తే 6 లక్షల పరిహారం ఇస్తున్నారని అన్నారు.మన ప్రభుత్వం వచ్చాకనే కల్లు దుకాణాలు పునరుద్ధరణ జరిగిందని అన్నారు.చెట్ల పన్ను - చెట్ల రఖం పూర్తిగా రద్దు చేశారని, చెరువు గట్ల మీద, నదులు, కాలువ ల పక్కన, ఈత, ఖర్జూర చెట్లు పెద్దెత్తున పెంచడాం జరుగుతుందని అన్నారు. గౌడ్ కులస్తులకు రైతుబీమా తరహాలో గీతకార్మికులకు బీమా ప్రకటించిన కేసీఆర్ గీతకార్మికుల కుటుంబాలకు భరోసా ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం,మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ అహ్మద్, పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, గ్రామ గీత కార్మిక సంఘము అధ్యక్షుడు నర్సాగౌడ్, వైస్ ప్రెసిడెంట్ సత్య గౌడ్, సంఘం సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వడ్ల నరేష్ పాల్గొన్నారు.

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు దక్షిణ తెలంగాణకు వరప్రదాయని

నవతెలంగాణ-మర్కుక్



దక్షిణ తెలంగాణలో పురుడు పోసుకున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో ఆరు జిల్లాలకు వర ప్రదాయినిగా మారనుందని, ఆరు జిల్లాల్లో కరువు కాటకాలు దూరం కానున్నాయని బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి శనివారం పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు నాడు పాలమూరు జిల్లా కరువుజిల్లాగా మారి, ఇతర జిల్లాకు బతుకు తెరువు కోసం వలస వెళ్ళేవన్నారు. నేడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు జిల్లాను బతుకు దేరువును జిల్లాగా మార్చిన మహా నేత కెసిఆరేనన్నారు. ఆరు జిల్లాల కరువుకటకాలను పారదోలి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే విధంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును ప్రారంభించడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమన్నారు. ప్రపంచంలోనే భారీ బహుబలి మోటార్లతో ఆసియా ఖండంలోనే అతిపెద్ద సర్జిపుల్ పంపు హౌజ్ నిర్మించుకొని, లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే బృహత్తర కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టడంతో ఆ ప్రాంత రైతాంగం హర్షించదగ్గ విషయమ న్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రాజెక్టుల నిర్మాణంలో ఎన్నో అవరోధాలను సృష్టించిన, వాటిని అధిగమించి కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో పలు ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిగా చేసుకుని రైతాంగానికి సాగునీరు అందించడం జరిగిందన్నారు. తెలంగాణలో గతంలో కంటే ప్రస్తుతం భూగర్భజలాలు పెరిగి నేడు సాగు విస్తీర్ణం అధికంగా పెరిగిందన్నారు.

ముదిరాజ్‌లను బీసీ'ఏ'లోకి చేర్చాలి

నవతెలంగాణ-సిద్దిపేట



ముదిరాజులకు న్యాయం చేయాలని కోరుతూ, వివిధ డిమాండ్లను పరిష్కరించాలని ముదిరాజ్ ల హక్కుల పోరాట మహా గర్జన ర్యాలీనీ పట్టణంలో శనివారం సంఘం ప్రతినిధులు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ముదిరాజ్ లను బి సి - డి నుండి బీసీ - ఏ లోకి చేర్చాలనీ, ముదిరాజ్ లకు 5000 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ, జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు టిక్కెట్లు కేటాయించాలనీ, ముదిరాజ్ లకి నామినేట్ పోస్ట్ ఇవ్వాలనీ, స్థానిక సంస్థల లో కూడా మా జనాభా ప్రకారం అవకాశం కల్పించాలను, జీఓ 98 ప్రకారం 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికీ స్కిల్ టెస్ట్ లేకుండా మత్య శాఖలో సభ్యత్వాలు కల్పించాలని వారు కోరారు. మహాగర్జన ర్యాలీ కి సంపూర్ణ మద్దతు తెలిపి, వారికి అరటి పండ్లు, నీళ్ల గంగపుత్ర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి వేణుగోపాల్, పత్రి శ్రీనివాస్ యాదవ్, గుండ్ల జనార్దన్, సందీప్ రాకేష్ లు పంపిణీ చేశారు. ర్యాలీలో ప్రతినిధులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, పడిగే ప్రశాంత్ ముదిరాజ్, పుల్లూర్ సుధాకర్, మేడికాయల వెంకటేశం, తోడేంగల నవీన్ ముదిరాజ్, బరిగెల నర్సింహులు, సిదరబోయిన శ్రీనివాస్, పాల్గొన్నారు.

మైనర్స్ డ్రైవింగ్ ప్రమాదకరం

నవతెలంగాణ-నంగునూరు



మైనర్స్ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపారు. నంగునూరు మండలం పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ట్రాఫిక్ సిగ్నల్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మైన డ్రైవింగ్ ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీగా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



రాష్ట్రంలోని రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతు సమస్యలపై బిజెపి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు రుణామాఫీ చేస్తానని చెప్పి రెండు నెలలు గడుస్తున్నా పూర్తి స్థాయిలో రైతులకు రుణామాఫీ చేయని దుస్థితి నెలకొందన్నారు.నష్టపరిహారం చెల్లించిస్తామని హామీ ఇచ్చిన కెసిఆర్ నేటికి ఏ ఒక్క రైతుకు పరిహారం చెల్లించలేదన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, బీజేపీ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి, గుర్రాల లక్ష్మారెడ్డి, కోకన్వీనర్ వేణు గోపాల్ రావు, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరుల స్ఫూర్తిని కొనసాగించాలి

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-మిరు దొడ్డి



తెలంగాణ అమరవీరుల స్ఫూర్తిని కొనసాగించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. దళిత బహుజన ఫ్రంట్, రాష్ట్రీయ మూల్ నివాస్ సంఘం ఆధ్వర్యంలో చెపట్టిన సామాజిక పరివర్తన పాదయాత్ర మిరుదొడ్డి మండలం కొండాపూర్ చెరుకొని అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పోరటాల ద్వారా,రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు.నేటికి గ్రామాలలో అంటరానితనం కొనసాగుతుందన్నారు.దళితుల దేవాలయ ప్రవేశాలకు అనుమతి లేదన్నారు. కుల నిర్మూలన కు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కొరారు.దళిత,సంక్షేమం,అభివృద్ధి, రక్షణ లకు రాజ్యాంగం వెలుగులో వచ్చిన చట్టాలను మరింత సక్రమంగా అమలు చెయాలన్నారు. ఈ పాదయాత్ర లో డాక్టర్ కుమార్,బ్యాగరి వేణు ,పాదయాత్ర కు యండిఎస్-ఎస్ జిల్లా అధ్యక్షుడు పి.కిరణ్,రవి , అంబేద్కర్ సంఘం నేత ఎర్రోళ్ళ బాల రాజు, సపాయి కార్మికులు సంఘీబావం ప్రకటించారు. ఉన్నత పాఠశాలలో, హస్టల్ విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకొని రాజ్యాంగ పిఠిక పై ప్రతిజ్ఞ చెయించారు.

ఉచిత వైద్య శిబిరంతో ప్రజలకు ఉపయోగం

నవతెలంగాణ-రాయపోల్



ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పేద ప్రజలకు ఉపయోగకరంగా చికిత్సలు అందించడం అభినందనీయమని రామారం సర్పంచ్ సరోజన హనుమంత్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం రామారం మేడ్చల్ మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు చుట్టుపక్కర పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్యులు బిపి, షుగర్, జ్వరం,మోకాళ్ళ నొప్పులు, దగ్గు లాంటి తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ వైద్య శిబిరం లో 160 మంది ని పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. అలాగే 42 మంది నీ మెరుగైన వైద్యం కోసం మెడిసిటీ హాస్పిటల్ కి రిఫర్ చేశారు. వారి కి అవసరం నిమిత్తం ఉచితంగా సిటీ స్కానింగ్ తో పాటు ఎమ్మారై స్కానింగ్ తీయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, ఉప సర్పంచ్ సాగర్, వైద్యులు నాగేంద్ర ప్రసాద్, అయేషా ఫాతిమా, సుజాత, మార్కెటింగ్ మేనజర్ వెంకటాద్రి, నాగార్జున,వార్డు సభ్యులు జొన్నోజి నాగులు, నాయకులు చంద్రారెడ్డి, అంజయ్య, అశోక్, బిక్షపతి, ఆశ వర్కర్ వనజ పాల్గొన్నారు.

పండుగలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలని గజ్వేల్ ఏసీపీ ఎం రమేష్ అన్నారు. శనివారం గజ్వేల్ పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే వినాయక చవితి,మిలద్ ఉన్ నబీ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని, డీజే లకు ఎలాంటి ర్యాలీలకు అనుమతి లేదని పేర్కొన్నారు. హిందూ, ముస్లిం పండుగలు ఒకేసారి రావడం వల్ల ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.ఇందుకు పోలీస్ శాఖ తరపున బందోబస్తు ఏర్పాటు చేసి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు వినాయక మండపాల కు నిర్వాహకులు ఆన్లైన్లో దరఖాస్తు కచ్చితంగా చేసుకోవాలని సూచించారు. వినాయక మండపాల వద్ద నిర్వాహకులే బాధ్యత తీసుకొని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఎక్కడైనా లూస్ వైర్లు ఉంటే వాటిని వెంటనే సరి చేయాలని విద్యుత్ సిబ్బంది నీ ఆయన కోరారు. నిమజ్జనం సమయంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ గణపతి నిమజ్జనం చేసుకోవాలన్నారు. అంతే కాకుండా పోలీస్ నిఘా పటిష్టంగా ఉందని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ అధికారి ముత్యంరెడ్డి ఆర్డిఓ బన్సీలాల్,సీఐ జాన్ రెడ్డి,రంగ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ విద్యాధర్,ఎంపీపీ దాసరి అమరావతి, జడ్పీటీసీ వంగ మల్లేశం, వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్,విద్యుత్ ఏడి, హిందూ వులు,ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం భేష్

- యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు వి.సత్యనారాయణ

నవతెలంగాణ-గజ్వేల్



ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వం అల్పాహార పథకం ప్రవేశ పెట్టడం అభినందనీయమని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు వి సత్యనారాయణ అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు రూ.22 లక్షల మందికి పైగా పేద విద్యార్థులు ఉన్నారన్నారు. విద్యార్థులు చదువుతున్నారని అందులో దాదాపు ఆరు లక్షల మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు ఉదయం అల్పాహారం తినకుండానే పాఠశాలకు హాజరవుతున్నారని కేంద్ర విద్యాశాఖ బృందం ఇటీవల నిర్వహించిన ఒక సర్వేలో తేలిందన్నారు. ఉదయం అల్పాహారం తినకపోవ డం వలన విద్యార్థులలో రక్తహీనత లోపంతో బాధపడుతున్నారని దీనివల నశారీర కంగా చాలా బలహీనతంగా ఉంటార న్నారు. ఈ అల్పాహార పథకం వలన రాష్ట్రంలోని దాదాపు 28 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులకు లబ్ధి పొందుతున్నట్లు ఆయన చెప్పారు. ఇది ఎంతో మేలు చేసే పథకమని ప్రభుత్వం ముందు చూపుతో తీసుకున్న ఈ నిర్ణయం వల్ల చాలా మంచి జరుగుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థుల శ్రేయస్సు కోసం తీసుకున్న మంచి నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

పెళ్లయిన నాలుగు నెలలకే వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-నంగునూరు



ఉన్నత చదువులు చదివి ఉద్యోగం కోసం శ్రమించిన మహిళ పెళ్లయిన నాలుగు నెలలకే అత్తారింటి వేధింపుల కారణంగా వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన నంగునూరు మండలం గట్లమల్యాలలో శుక్రవారం జరిగింది. గ్రామస్తులు, రాజగోపాలపేట రాజా ఎస్ఐ మోహన్ రెడ్డి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ఆ గ్రామానికి చెందిన కారు హరీశ్‌తో కరీంనగర్ జిల్లా వీరవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మార్త రాజయ్య కుమార్తె కళ్యాణి (23)కి నాలుగు నెలల క్రితం వివాహమైంది. ఎంబీఏ చదివిన కళ్యాణి పోలీస్ ఉద్యోగం కోసం పరీక్షలు రాసి ఫలితాల కోసం నిరీక్షించింది. ఇటీవల ఫలితాలు రావడంతో కానిస్టేబుల్ ఉద్యోగానికి అర్హత సాధించింది. పోలీస్ ఉద్యోగం వద్దంటూ సూటిపోటీ మాటలతో భర్త హరీశ్, అత్త రమణ, మరిది శ్రీహరి మానసికంగా వేధించారు. దీంతో కలత చెందిన కళ్యాణి శుక్రవారం ఇంటిలోని ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అత్తింటి వేధింపులు కారణంగానే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని కళ్యాణి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా ప్రపంచ న్యాయ దినోత్సవం



నవతెలంగాణ-గజ్వేల్ : ప్రపంచ న్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా జడ్జి రఘురాం, అదనపు జిల్లా జడ్జ్ భారతి, గజ్వేల్ కోర్టును సందర్శించారు. జిల్లా జడ్జిలను గజ్వేల్ అదనపు జడ్జ్ ప్రియాంక మేడం, గజ్వేల్ కోర్టు న్యాయ వా దులు, డెమోక్రటిక్ ఫోరం అధ్యక్షుడు శ్రీ పార్థసారథి రాజు ఆధ్వర్యంలో పూలగుచ్చం ఇచ్చి సత్కరించారు.

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుల తయారీ

నవతెలంగాణ-మిరు దొడ్డి



ప్రాథమిక పాఠశాల రుద్రారంలో విద్యార్థుల చేత పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయించి వాటి ఆవశ్యకతను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు ర్యాకం మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. కృత్రిమ రసాయనాలు కలిపే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడడం వలన చెరువులో నీళ్ల కలుషితం అవుతాయని వాటి వల్ల మనుషులకు జంతువులకు ఆరోగ్య సమస్యలు వస్తాయని విద్యార్థులకు వివరించారు. మట్టి గణపతి చేయడంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి. వెంకటరాజం, ఏ. రామచంద్రం,, బాలకృష్ణ, భవాని పాల్గొన్నారు.

ఘనంగా నాయి బ్రాహ్మణ వృత్తిదారుల దినోత్సవం

నవతెలంగాణ-చేర్యాల



ప్రపంచ నాయి బ్రాహ్మణ వృత్తిదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం చేర్యాల మండల పరిధిలోని నాగపురి గ్రామంలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు నాగపురి కనకయ్య జెండాను ఎగరేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు జాలిగామ రమేష్, ప్రధాన కార్యదర్శి నాగపురి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి మిలూరి చందు, కార్యవర్గ సభ్యులు నాగపురి జనార్దన్, రాసూరి కనకయ్య రాజు, శ్రీనివాస్, భాస్కర్, వెంకటేశం, మధుసూదన్, నరేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

సోనియా, రాహుల్ గాంధీలకు స్వాగతం పలికిన కత్తి కార్తీకగౌడ్

నవతెలంగాణ- దుబ్బాక



హైదరాబాద్‌లో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలను శనివారం టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సాదరంగా ఆహ్వానించారు. సమావేశానికి విచ్చేసిన అతిథులకు సంప్రదాయ పద్ధతిలో తిలకం దిద్ది మంగళ హారతులు ఇస్తూ కత్తి కార్తీక గౌడ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కత్తికార్తీక గౌడ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనతో ప్రజలు విసిగి వేసారిపోయారని చెప్పారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి జనాల్లో ఆదరణ పెరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో అధికారం చేపట్టేది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కార్తీక గౌడ్ స్పష్టం చేశారు.

టీపీస్పీ జేఏసీ జిల్లాధ్యక్షుడిగా గుంటి సతీశ్

నవతెలంగాణ-బెజ్జంకి



తెలంగాణ రాష్ట్ర విద్యార్థి రాజకీయ(టీపీస్పీ) జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, జిల్లాధ్యక్షుడిగా మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన గుంటి సతీశ్ నియామకమయ్యారు. శనివారం హైదరాబాద్ యందు ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో టీపీస్పీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ చంద్రశేఖర్,జనరల్ సెక్రెటరీ బోడా వంశీనాయక్ కలిసి సతీశ్ కు నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన టీపీస్పీ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు సతీశ్ కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషక ఆహారంపై అవగాహన

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్‌లోని 11, 12వ వార్డులో అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషక ఆహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ విజయ పోషక విలువల గురించి చిరుధాన్యాల వల్ల కలిగే లాభాలు తల్లిపాల విశిష్టత మిలేట్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరైన 12వ వార్డ్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పోషక ఆహార అవగాహన సదస్సు నిర్వహించడం అభినందనీయమని తల్లిపాలు అమృతం వంటివి అని బిడ్డకు శ్రేష్టమని అన్నారు. అంగన్వాడి టీచర్లు చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రథమ పాఠశాల అంగన్వాడి అని అంగన్వాడీ టీచర్లు ఆయాలు చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారికి మార్గదర్శకులుగా నిలుస్తున్న వారి సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో 11 వ వార్డ్ కౌన్సిలర్ చందన రవీందర్, అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలక్ష్మి అంగన్వాడి టీచర్లు విజయ, నాగమణి, శోభారాణి, ఏఎన్ఎం సరస్వతి, ఆశా వర్కర్ పద్మ చిన్నారులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక సీఎంకు ఘన స్వాగతం పలికిన గజ్వేల్ కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-జగదేవపూర్



సిడబ్ల్యూసీ సమావేశాలకు అలాగే విజయభేరి సభకు హాజరవుతున్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధి రామయ్య, హెూంమంత్రి జార్జి లను శనివారం కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, గజ్వేల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామ సర్పంచ్ భాను ప్రకాష్ రావు,గజ్వేల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డిలు మర్యాద పూర్వకంగా బేగంపేట విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం సీఎం సిద్ధి రామయ్యకు హెూంమంత్రి జార్జ్ లకు శాలువాలు కప్పి ఘన స్వాగతం తెలిపారు.ఆయనతో పాటు తాజ్ కృష్ణ హెూటల్ వరకు వెళ్లారు.

బీజేపీ ఆధ్వర్యంలో మట్టి సేకరణ

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం రాజగోపాల్ పేట్ గ్రామంలో మండల అధ్యక్షులు బెదురు కుమారస్వామి ఆధ్వర్యంలో నా మట్టి - నా దేశం కార్యక్రమం నిర్వహించారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మట్టిని, బియ్యం సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్మించ తలపెట్టిన అమరుల స్మృతి వనం కోసం మన ప్రాంతం నుండి ఇంటింటికి మట్టిని బియ్యని సేకరించి అట్టి స్మృతి వనంలో మనం భాగస్వామ్యం కావడం చాలా గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందరం నారాయణ,సయ్యద్ రమేష్, ముక్క అనిల్,బండి సతీష్, ప్రతాప్ రెడ్డి,కలకుంట్ల స్వామి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

బెక్కల్ దుర్గమ్మ ఆలయంలో చోరీ



నవతెలంగాణ-మద్దూరు: దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామంలోని దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీని చోరీ చేసినట్లు సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్ శనివారం విలేకరులకు తెలిపారు. దుర్గమ్మ ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి ఆలయం నుండి హుండీ ఎత్తుకెళ్లి రూ.12 వేల చోరీ చేసినట్లు ఆయన తెలిపారు. అర్చకుడు చొప్పరి లక్ష్మయ్య తో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఏలురి రాంరెడ్డి ఆశాయాల బాటలో సాగుదాం

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

దేశానికి అన్నం పెట్టే రైతు రాజ్యం ఇంకా రాలేదని దేశ వ్యాప్తంగా రైతులు నిత్యం నిలువుదోపిడికి గురవుతున్నారని రైతు రాజ్య సాధన కోసం నిర్విరామంగా పనిచేసిన ఏలురి రాంరెడ్డి ఆశాయా సాధన బాటలో సాగుదామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ అన్నారు. శనివారం సీపీఐ కార్యాలయంలో ఏలురి రాంరెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా గడిపి మల్లేష్ మాట్లాడుతూ రైతు రాజ్యం కోసం ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొయ్యడ కొమురయ్య, అయిలేని సంజీవరెడ్డి, ఏగ్గొజు సుదర్శన్ చారి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, కాల్వల ఎల్లయ్య, నేలవేణి స్వప్న పొన్నాల స్వప్న, అయిలేని మల్లారెడ్డి, వంగొజు బాస్కరా చారి, ఆవుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల మహాధర్నాను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మద్దూరు

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 22న హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించే కల్లుగీత కార్మికుల మహాధర్నాను విజయవంతం చేయాలని కే జి కే ఎస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కోరారు. దూల్మిట్ట మండలంలోని బెక్కల్, కూటిగల్ గ్రామాలలో కే జి కే ఎస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ పోస్టర్లు ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాధర్నాకు గీతా కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీ కేఎస్ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు పోతుగంటి లింగం, రావుల శ్రీనివాస్, నాగపురి రవి, పొన్నం వెంకటయ్య, రావుల కమలాకర్, బుచ్చి రాములు, మల్లేశం, పరమేశ్వర్ ,రఘు, చెప్పాల శ్రీనివాస్, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

తడిపొడి చెత్తపై ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీఓ ఖాజా మొయినద్దీన్ ఆధ్వర్యంలో మహిళలకు తడి పొడి చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి మంగళవారం, శుక్రవారం పొడి చెత్త ప్రతి సోమవారం బుధవారం, గురువారం, శనివారం, ఆదివారం తడి చెత్త సేకరిస్తారని ఆయన తెలిపారు. పడిపొడి చెత్త వేరు చేసే విధానంపై మహిళలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మాధవ్ జాదవ్, డాక్టర్ ప్రతిభ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కళాశాల విద్యార్థినులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు తెచ్చుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శనివారం హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చైర్మన్ మాట్లాడుతూ ఈ కళాశాలలో 18 మంది విద్యార్థులకు ఎంసెట్‌లో ర్యాంకు రావడం చాలా గర్వకారణంగా ఉందని అన్నారు. అనంతరం కళాశాలలో విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ సూర్య ప్రకాష్, వైస్ చైర్మన్ ఐలేని అనిత, రాంచంద్రారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవ స్వామి, ప్రభుత్వ బాలికల బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనీలా, వెంకటయ్య, కళాశాల బృందం విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

మాలలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో ఆదివారం మాల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడం జరుగుతుందని మాల ఐక్యవేదిక నాయకులు రాగం శ్రీరాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో ఉన్న మాలలంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకునే విధంగా ప్రతి ఒక్కరం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలలు కూతురు నర్సింలు, మండల యాదగిరి, కమ్మట వెంకటస్వామి, మిద్ద రమేష్, గొర్రెల రాజు, జీడిపల్లి రమేష్, నరేష్, మండల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీకి తరలిన ముదిరాజ్‌లు



నవతెలంగాణ-నంగునూరు

ముదిరాజుల హక్కుల సాధనకై మహాగర్జన ర్యాలీకి శనివారం నంగునూరు మండలం లోని వివిధ గ్రామాల్లో నుంచి తరలించారు. ముదిరాజ్ హక్కులకై నిరసన ర్యాలీ ముస్తాబాద్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ఇటీవల బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థులలో ముదిరాజులకు అవకాశం కల్పించలేదని ఆరోపించారు. ముదిరాజులను విస్మరిస్తే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరిస్తూ నినాదాలు చేశారు. ముదిరాజులకు 5000 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు మాకు టికెట్లు కేటాయించాలని పేర్కొన్నారు. చట్ట సభల్లో మా వాటా మాకు ఇవ్వాలని నినాదాలు చేశారు. ముదిరాజ్‌లకు నామినేటెడ్ పోస్టు ఇవ్వాలి, స్థానిక సంస్థలలో కూడా మా జనాభా ప్రకారం ముదిరాజులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు.

మట్టి వినాయకులను తయారు చేసిన కాకతీయ విద్యార్థులు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో విద్యార్థులు పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా మట్టి వినాయకులను, వివిధ రూపాలలో తయారుచేసి అబ్బురపరిచారు. మట్టితో, పిండితో, విత్తనాలతో, పదార్థాలతో వినాయకులను తయారు చేశారు. ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థులకు పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా, ఆధ్యాత్మికతను పెంపొందించే విషయాలను బోధించడం ఉత్తమ ఉపాధ్యాయుల లక్షణమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు రేపటి సమాజ హితం కోసం, దేశ భవిష్యత్తు కోసం, విద్యార్థులను ఉత్తేజితలను చేస్తాయన్నారు. మట్టి వినాయకులను తయారు చేసిన విద్యార్థులందరికీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

12 అడుగుల నవధాన్యాలతో గణపతి చిత్రం



నవతెలంగాణ-గజ్వేల్

వినాయక చవితి పండుగ శుభ సంధర్భంగా వినాయకుల చిత్రాలను ప్రతి సంవత్సరం ఎన్నో రకాలుగా చిత్రించి తన భక్తిని చాటుకుంటున్నారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా వినాయక చవితికి పండుగ సందర్భంగా వినూత్నంగా 12 అడుగుల భారీ గణపతి చిత్రాన్ని నవ ధాన్యాలతో 3 రోజులు శ్రమించి అత్యద్భుతంగా చిత్రాన్ని చిత్రీకరించారు. రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తన అపారమైన భక్తిని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు. ఎన్నో భగవంతుని చిత్రాలను ఎన్నో రకాలుగా చిత్రించానన్నారు. ఈ 12 అడుగుల భారీ నవధాన్యాల చిత్రం చిత్రించడం ఆ భవంతుని కృపేనన్నారు. భక్తుల సందర్శనార్థం రామకోటి కార్యాలయంలో ఈ చిత్రం ఉంచబడునన్నారు. భక్తులు నవధాన్యాల గణపతి చిత్రం తిలకించి భక్తి పారవశ్యానికి లోనయ్యారు. స్వయంగా గణనాథుడే దిగి వచ్చాడా అని భక్తులు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. రామకోటి రామరాజు భక్తికి భక్తులు ప్రత్యేకంగా అభినందించారు. గత సంవత్సరం 5 రకాల పప్పు దినుసులతో చిత్రించానని తెలిపారు. రామకోటి కార్యాలయంలో ఉంచబడునన్నారు. ఆసక్తి గల భక్తులు వచ్చి తిలకించాలని ఈ సందర్భంగా కోరారు.

నేడు సిద్దిపేటలో 10 వేల మట్టి గణపతుల పంపిణీ

- అమర్నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షులు ఉప్పల భూపతి

నవ తెలంగాణ-సిద్దిపేట: పర్యావరణాన్ని కాపాడడంలో భాగంగా తమ వంతుగా సిద్దిపేటలో 10వేల మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నామని అమర్నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షులు ఉప్పల భూపతి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల నుంచి సిద్దిపేటలో మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. సిద్దిపేటను స్ఫూర్తిగా తీసుకొని ఈ సంవత్సరం జీహెచ్ఎంసి లక్ష మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తుందని తెలిపారు. ఆదివారం 10 వేల మట్టి వినాయక విగ్రహాలను మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సిద్దిపేట వెంకటేశ్వర ఆలయం ఎదుట ఈ విగ్రహాలను పంపిణీ చేస్తామన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ అన్నదాన సేవా సమితి సభ్యులు నేతి కైలాసం, కుమ్మరికుంట రమేష్, గోపిశెట్టి శరభయ్య, నందిని శ్రీనివాస్, పోశెట్టి శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

కోమటి చెరువుపై డైనోసార్

- పర్యాటకులకు ఆకట్టుకునే పార్క్
- నేడు ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట కోమటి చెరువు అంటే కోటి అందాలకు నెలవుగా మారింది. మంత్రి హరీశ్ రావు కృషి 6 నెలలకోసారి ఒక కొత్త అందం కోమటి చెరువు పై అవిష్కృతం అవుతూ వచ్చింది. దేశంలో నే తొలి సారిగా సిద్దిపేటలో కోమటి చెరువు వద్ద డైనోసర్ల జురాసిక్ పార్క్ ప్రారంభం కానుంది. ఆదివారం సాయంత్రం మంత్రి కోమటి చెరువు పై డైనోసార్ పార్క్ ను ప్రారంభించనున్నారు . ఇప్పటికే రాక్‌గార్డెన్, గ్లో గార్డెన్, అడ్వెంచర్ పార్క్‌లతో వినూత్నమైన రీతిలో కొత్త అనుభూతిని కలిగించేలా డైనోసార్ పార్క్ అందుబాటులోకి రానుంది. సాహస అనుభవాలని, జ్ఞాపకాలని, మధురానుభూతిని కలిగించేలా డైనోసార్ పార్కు ఉండబోతోంది. దేశంలో ఎక్కడాలేని విధంగా సిద్దిపేటలో ఈ పార్క్ ప్రసిద్ధి చెందనుంది.



చీకటి గుహల్లో.. రాక్షస బల్లుల విన్యాసం

మొదట గుజరాత్ సమీపంలోని రయోలిలో డైనోసార్ గుడ్లు లభించడంతో అక్కడ డైనోసార్ మ్యూజియం ఏర్పాటు చేశారు. ఇందులో నిలకడగా ఉండే డైనోసార్‌లను ప్రదర్శనకు ఉంచారు. డైనోసార్లలో ఒక్కటి మాత్రమే అరుస్తూ.. కదలికలు ఉండేలా ఏర్పాటు చేశారు. కానీ సిద్దిపేట పార్క్‌లో మాత్రం కదిలే డైనోసార్లు 18 ఉంచనున్నట్లు చెబుతున్నారు. ఇవికాకుండా మరో ఐదు నిలకడగా ఉండేవి ఏర్పాటు చేస్తున్నారు. ఒక్క మాటలో దేశంలో ఇదే అత్యుత్తమ, అత్యంత పెద్ద డైనోసార్ పార్క్ గా అవిష్కృతం కానుంది.

ట్రైన్‌లో.. భూతల స్వర్గాన్ని తలపించేలా..

ఈ పార్కులో ఉన్న వింతలు విశేషాలను చూసేందుకు వీలుగా 240 మీటర్ల నిడివితో మినీ ట్రాక్‌ను నిర్మించి ఓ మినీ ట్రైన్ నడిచే విధంగా రూపొందించారు. ఈ ట్రైన్‌లో 3 బోగీలు ఉండగా ఒక్కో బోగీలో ఆరుగురు కూర్చునే వీలుందని చెబుతున్నారు. ఈ ఓపెన్ ట్రైన్‌లో తిరుగుతున్న సమయంలో సందర్శకులకు సరికొత్త అనుభూతిని ఇచ్చేలా ఒక్కసారిగా డైనోసార్‌లు మీదపడినట్లు, భీకరంగా అరవడం లాంటివి చేసేలా పార్క్‌ను డిజైన్ చేశారు. చిన్నాపెద్ద రకాల డైనోసార్‌లు, వాటి గుడ్లు, అస్థిపంజరాలు ఏర్పాటు చేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, సిలికాన్ డైనోసార్లను ఇక్కడ అందుబాటులో ఉంచుతున్నారు. ఇవి పార్కు ఆవరణలో అటూఇటూ తిరుగుతూ భీకరంగా శబ్దాలు చేస్తూ... సందర్శకులను సంభ్రమాశ్చర్యా లకు గురిచేసేవిధంగా ఉన్నాయి. 'డైనోసర్, థీమ్, డార్క్, రైడింగ్ పార్క్ ఇండియాలోనే మొదటగా నిర్మిస్తుంది ఇక్కడే. ఇందులో 8 నిమిషాల నుంచి 10 నిమిషాల వరకు





రైడ్ ఉంటుంది. ఈ రైడ్‌లో సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్ ఉన్నాయి. అన్ని వయస్సుల వారి దీన్ని ఎంజాయ్? చేస్తారు. ఒక స్కేరీ రైడ్ అని చెప్పవచ్చు. టైమ్‌జోన్ ట్రావెల్‌ను ఎక్స్‌పీరియన్స్ చేస్తారు." ఇవే కాకుండా పెద్దపెద్ద గుహలు, కొండలు, గుట్టలు, అటవీ ప్రాంతం, లావా, గ్రీనరీ, వాటర్‌ఫాల్స్ ఇలా ఎన్నో రకాల హంగులతో, శతాబ్దాల కిందట భూమి మీద పరిస్థితులు ఎలా ఉండేవో కళ్లకు కట్టినట్టుగా, చూపిస్తూ ఈ పార్కును నిర్మించారు. ఈ పార్కును ఆదివారం మంత్రి హరీశ్ రావు ప్రారంభించనున్నారు.

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల సర్వసభ్య సమావేశం శనివారం నంగునూరు మండల పరిషత్తు కార్యాలయంలో వాడీవేడిగా కొనసాగింది. ఎంపీపీ జాప అరుణాదేవి అధ్యక్షత వహించారు. లక్ష రుణమాఫీ హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశ తీర్మానం ఎంపీపీ అరుణాదేవి ప్రవేశపెట్టగా ఎంపీటీసీ సభ్యులు చప్పట్లతో ఆమోదం తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీ తదితరులు లబ్దిదారులను గుర్తిస్తే మండల స్థాయిలో మరి కొంతమందిని చేర్చి తమ ప్రమేయం లేకుండా ప్రజా ప్రతినిధులను బదనాం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామానికి మంజూరైన నిర్మాణ పథకాలను తమకు తెలియకుండానే ఇతర నాయకులకు కట్టబెట్టి కనీస సమాచారం లేకుండా అధికారులు చిన్న చూపు చూస్తున్నారని రాజగోపాల్ పేట ఎంపీటీసీ జాజుల సుమలత, గ్రామ సర్పంచ్ ఏల రాజేంద్ర పంచాయితీ రాజ్ ఏఈ శశాంక్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. నర్మెట గ్రామానికి మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత లోపించిందని గ్రామ ఎంపీటీసీ శనిగరం బాబు పీఆర్ ఏఈ శశాంక్‌ను నిలదీశారు. రెండు మూడు రోజుల్లో నిర్మాణ పనులు పరిశీలించి నాణ్యతగా ఉండేలా చూస్తానని హామీని ఇచ్చారు. నంగునూరులో నిర్మాణం చేసిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ సరైన ప్రదేశంలో కట్టలేదని సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ సంబంధిత మిషన్ భగీరథ ఏఈ నరసింహారావును ప్రశ్నించారు. రెవిన్యూ శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజా ప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వడం లేదని గట్ల మల్యాల గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్, రాజగోపాల్ పేట గ్రామ సర్పంచ్ ఏలా రాజేంద్ర ఉప తహశీల్దార్ రుక్మిణీని అడగ్గా తహశీల్దార్ దృష్టికి తీసుకపోతానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో నిరుపేదలైన వారికి కల్యాణ లక్ష్మి పథకం మంజూరైతే కనీసం సమాచారం లేకుండా రెవిన్యూ అధికారులే పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. గ్రామ పంచాయతీల ఆమోదంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపిక కోసం లబ్ధిదారులను గుర్తిస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఏకమై తాము పంపిన పేర్లు లేకుండా చేస్తున్నారని ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్‌పై ఎంపీటీసీ సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధి హామీ పథకం, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ఆయిల్ ఫామ్ సాగును పెంచాలని రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి ఇద్దరు అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయం, పశుపోషణ, వైద్య ఆరోగ్య, శిశు సంక్షేమ, విద్యుత్, ఆర్టీసీ, విద్యాశాఖ తదితర శాఖల అధికారులు వారివారి నివేదిక చదివి వినిపించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ తడిసిన ఉమా, సొసైటీ చైర్మన్లు మహిపాల్ రెడ్డి, రమేష్ గౌడ్, ఎంపీటీసీలు అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.





పంచాయతీ ఉద్యోగ, కార్మికులకు ప్రభుత్వ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్



నవతెలంగాణ-నంగునూరు

సమ్మె కాలంలో గ్రామపంచాయతీ కార్మికులకు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి హామీని విస్మరించడం సరైన చర్య కాదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అన్నారు. శనివారం నంగునూరు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సూపరింటెండెంట్ ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా రవికుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని గతంలో 32 రోజులు సమ్మె చేసిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విరమించండి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం దహన సంస్కారాలకు సంబంధించిన వాటిని మాత్రమే కొంతమెరకు పెంచి, మిగతా వాటిని విస్మరించిందన్నారు. ఉద్యోగ భద్రత, వేతనాలు, పర్మనెంట్, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు లాంటివి కారోబార్, బిల్ కలెక్టర్లు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్, ప్రమాద బీమా సౌకర్యం, ఆదివారం పండుగ పూట సెలవులకు సంబంధించిన అనేక అంశాలను ప్రభుత్వం విస్మరించి మరోసారి గ్రామపంచాయతీ కార్మికులను మోసం చేస్తుందన్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో తిరిగి సమ్మెలోకి వెళ్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి రాజమౌళి, కనకయ్య, భూపాల్, దేవులపల్లి నరసవ్వ, నరసింహులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలో రేబర్తి గ్రామానికి చెందిన 20 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు జెడ్పీటీసీ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని ఆయన తెలిపారు. ఈ నెల 17న తుక్కుగూడలో విజయభేరి సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఇంటి నుంచి కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని విజయభేరి సభకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను అడ్డుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని ఎన్ని కుట్రలు చేసిన సభను విజయవంతం చేయడం ఖాయమని ఆయన తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీల సభలకు ఎంత మందికి అయినా అనుమతి ఉంటుంది కానీ కాంగ్రెస్ పార్టీ సభకు పదివేల మందికి అనుమతి ఇవ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా కార్యకర్తలు సోనియాగాంధీ సభకు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేస్తారని ఆయన తెలిపారు. జనగామ ఎమ్మెల్యే టికెట్ పొన్నాల లక్ష్మయ్యకు రావడం ఖాయమన్నారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధికి పొన్నాల లక్ష్మయ్య ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, మాజీ సర్పంచులు జీడి కంటి సురేష్, బొమ్మ గాని శివయ్య గౌడ్, లాకావత్ యాదగిరి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టమైన కనక చంద్రం, కొలుపుల యాదగిరి, పుల్లూరి రాజు, సత్యనారాయణ, మల్లేశం గౌడ్, ఎండి పసి మమ్మద్, నీరటి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

- సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని పీఏసీఎస్ చైర్మెన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుడికందుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో మండల స్థాయి అండర్ 14,17 సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులకు వాలీబాల్ పోటీలను గ్రామ సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్య, ఉప సర్పంచ్ మల్లుగారి శ్రీకాంత్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులలోని ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి క్రీడలు దోహదపడుతాయని అన్నారు. తల్లి దండ్రులు విద్యార్థులపై శ్రద్ధ చూపాలని తెలిపారు. గెలుపోవటములతో సంబంధం లేకుండా విద్యా ర్థులు క్రీడాభావంతో ముందుకు సాగాలని సూచించారు. మండల స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలలో అన్నారు. విద్యార్థుల ఎదుగుదలకు క్రీడలు దోహదపడతాయని చెప్పారు. అదేవిధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు పోటీలు పూర్తి కాగానే మెమెంటోలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్ రెడ్డి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అంజలీదేవి, ఏఎంసీ డైరెక్టర్ బాల్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ బాలరాజు, వార్డ్ సభ్యులు పరిశయ్య, ప్రకాష్, నాయకులు చింత బైరా రెడ్డి, కమలాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకోని ప్రభుత్వం

- గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి
- ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-కొండపాక

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో రామ్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో 34 రోజులు సమ్మె చేసిన విషయం ప్రభుత్వానికి, ప్రజలకు తెలిసిందేనని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బర్మా కొమురయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బర్మ కొమురయ్య మాట్లాడుతూ గతంలో 34 రోజులు సమ్మె చేసిన సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అధికారుల సమక్షంలో రాష్ట్ర జేఏసీ నాయకత్వంతో చర్చలు జరిపి మీ సమస్యలను దశలవారీగా 15 రోజులలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా సమ్మెను విరమించినట్లు తెలిపారు. నేటికీ నెల రోజులు దాటినా ఏ ఒక్క డిమాండ్‌ను వ రిష్కరించ లేద న్నారు. దానికి నిరసనగా దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేయాలని కోరారు. సెప్టెంబర్ 20 నుంచి 23 వరకు డిమాండ్లతో కూడిన బ్యాడ్జీలు ధరించి ప్రజల నుంచి సంతకాల సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు జిల్లా కేంద్రంలో ధర్నాలు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అక్టోబర్ ఒకటవ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అప్పటికి ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే అక్టోబర్2వ తేదీ నుంచి సమ్మెలోకి వెళు తున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శిఅమ్ముల బాల నరసయ్య, సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఆరుట్ల నర్సింలు , జాలిగామ ప్రభాకర్, నాయకులు కొమ్ము నరసింహులు కోడిపెల్లి చం ద్రయ్యచంద్రం, నర్సమ్మ, లచ్చవ్వ , రాజయ్య పాల్గొన్నారు

రాజ్యాధికారంతోనే ముదిరాజుల అభివృద్ధి

- మత్స్య కార్మిక సంఘం జిల్లా డైరెక్టర్ ఇస్తారి



నవతెలంగాణ-కొమురవెల్లి

రాజ్యాధికారం వస్తేనే ముదిరాజుల బతుకులు బాగుపడతాయని మత్స్య కార్మిక సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి అన్నారు. శనివారం సిద్దిపేటలో ముదిరాజుల ఆధ్వర్యంలో నిర్వహించే ద్విచక్ర వాహన ర్యాలీకి మండల వ్యాప్తంగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన ఐనాపూర్‌లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో చట్టసభల్లో స్థానం లేక ముదిరాజులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులస్తులకు అత్యధికంగా అసెంబ్లీ పార్లమెంటు స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ముదిరాజులకు చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం ఇవ్వకుండా ఎన్ని ఉచిత హామీలు ఇచ్చిన ఉట్టిదేనన్నారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ పార్లమెంటు సీట్లు కేటాయించే పార్టీలకే ముదిరాజుల ఓట్లు పడతాయని తెలిపారు. పాశం రమేష్, మల్లం బాలయ్య ,దండు నరసింహులు, మెతుకు మహిపాల్, దండు బాలచందర్, మెతుకు కిష్టయ్య, తేలు పెద్దిరాజు, బరిగ కిష్టయ్య, తెలు బాలయ్య ,మల్లం నరసింహులు, వుల్లంపల్లి సాయిలు, పాశం చంద్రయ్య, చింతల కనకయ్య, దీకొండ నర్సింహులు, సున్నం యాదగిరి తదితరులు ర్యాలీకి తరలి వెళ్లారు.

గీత కార్మికుల చలో మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదిన చేపట్టే మహాధర్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గీత కార్మికులు కోరారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో మహాధర్నా పోస్టర్‌ను గీత కార్మికులు ఆవిష్కరించారు. గీత కార్మికులకు బైకులు, గీత బంధు, సేఫ్టీ మొకులు, ప్రతి టిఎఫ్టి సొసైటీకి ఐదు ఎకరాల భూమి, ప్రమాద ఇన్సూరెన్స్, తాటి చెట్టు ఎక్కి రిటైర్మెంట్ అయితే 10 లక్షల సహాయం రాష్ట్రవ్యాప్తంగా అందించాలని అంశాలపై మహాధర్నా ఉంటుందని గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. పందిళ్ళ అధ్యక్షులు బొమ్మగాని రవీందర్ గౌడ్, మడద అధ్యక్షులు బండారి కిష్టయ్య తదితులున్నారు.

రేబర్తిలో పోషన్ అభియాన్ కార్యక్రమం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మొయినుద్దీన్, సూపర్వైజర్ పుష్పలత, పంచాయతీ కార్యదర్శి మాధవ్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రావణ్ కుమార్, పల్లె దావకాన డాక్టర్ ప్రతిభ, ఏఎన్ఎం మలవోత్రి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఎంబీసీలకు న్యాయం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎంబీసీలకు న్యాయం జరిగిందని బొల్లారం మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరులోని స్థానిక జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా శనివారం మైనార్టీ బంధు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా.. రోజాబాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, కౌన్సిలర్ బీరప్ప, మాజి ఎంపీటీసీ రత్నం, కో ఆప్షన్ మెంబర్ రెహనా బేగం, బషీర్, మున్సిపల్ సిబ్బంది మరియు లబ్దిదారులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరపాలి



నవతెలంగాణ-పుల్కల్

వినాయక ఉత్సవాలను ప్రశాంత ంగా జరుపుకోవాలని పుల్కల్ సబ్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ అన్నారు. పుల్కల్ ఉమ్మడి మండలంలో సుమారు 200 పైచిలుకు వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్టు తెలిపారు. అందరూ ప్రశాంత వాతావరణంలో ఈ ఉత్సవాలను జరపాలన్నారు. రాత్రి సమయాల్లో మండపాల వద్దనే నిర్వాహకులు ఉండాలన్నారు. డీజేలు ఇతర పెద్ద పెద్ద శబ్దాలు వచ్చే మైకులు ఎట్టి పరిస్థితుల్లో పెట్టొదన్నారు. అలాగే తప్పకుండా ప్రతీ ఒక్కరూ ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకుని.. ఆ పత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్లో ఒక కాపీని అందజేయాలన్నారు. ఏమైనా ఇబ్బందులు వస్తే.. వెంటనే 100కు డయల్ చేయాలన్నారు.

ఎస్ఎఫ్ఐ కమిటీ విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ-కొండాపూర్



భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఎ ్.ఐ) కొండాపూర్ మండలం కమిటీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశాన్ని శనివారం నిర్వ హించారు. నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎ ఫ్ఐ జిల్లా అధ్య క్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలన్నారు. అలాగే పెంచిన మెస్ ఛార్జీలు విడుదల చేయాలన్నారు. కొండాపూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డు మరమ్మత్తులు చేయించాలన్నారు. అలాగే కళాశాల గ్రౌండ్ విద్యార్థులు ఆడుకోవడానికి తక్షణమే నిధులు మంజూరు చేసి బాగు చేయించాలన్నారు. బిఐపిసి, ఎంపీసీ గ్రూపులను కూడా తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బాబురావు అలాగే ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వాణి, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ అధ్యక్షులు అర్చన, ఉపాధ్యక్షులు ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, దివ్యశ్రీ, శ్రీవాణి, సౌమ్య, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

పటాన్చెరు టికెట్ నీలం మధుకు కేటాయించాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

బీఆర్ఎస్ పటాన్చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్‌ను నీలం మధు ముదిరాజుకే కేటాయించాలని గుమ్మడిదల గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు దేవుని చెరువు నర్సింలు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 65 లక్షల ముదిరాజ్‌లకు బీఆర్ఎస్ తరఫున ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కేటాయించకపోవడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలో ఎల్లప్పుడూ నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను, పార్టీ కార్యక్రమాలను గడపగడపకు తీసుకు వెళ్తున్న నాయకులు నీలం మధు ముదిరాజ్‌కు ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించాలన్నారు. లేని యెడల స్వతంత్ర అభ్యర్థిగా సైతం నీలం మధును నిలబెట్టి.. నియోజకవర్గంలోని సబ్బండవర్గాలు ఏకమై గెలిపించుకుంటామన్నారు.

శాంతియుత వాతావరణంలో వినాయక పండుగ జరపాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్



వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని హద్నూర్ ఎస్సై రాము నాయుడు ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. వినాయకుడిని ప్రతిష్ఠి ంచే ప్రతి ఒక్కరూ మీ సేవలో ఆన్లైన్ నమోదు చేసుకోవాలని.. తర్వాత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. మండలంలో వినాయక పండుగకు పటిష్ట బందోబస్తు ఉంటుందన్నారు. కాగా నిర్వాహకులు పోలీస్ శాఖ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. డిజేలకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లేదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

జీవనోపాధి లాగేసుకుంటున్నారు?

నవతెలంగాణ-గుమ్మడిదల

మాకు జీవనోపాధిగా ఉన్న భూములను ప్రభుత్వం లాగేసుకుంటున్నది.. జోవనోపాధి పోతే మేం ఎలా బతకాలి అని గుమ్మడిదల గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ప్రభుత్వ ఆదేశాలతో రెవెన్యూ సర్వే బృందాలు వచ్చి గ్రామంలోని 109 సర్వే నెంబర్లో గల సుమారు 168:02 ఎకరాల రైతుల భూముల్లో సర్వేలు చేపట్టారు. ఈ నివేదికను ప్రభుత్వానికి పంపుతామని సదరు అధికారులు చెప్పారు. దీంతో పలువురు బాధిత రైతులు మాట్లాడుతూ... ఈ భూముల్లోనే సుమారు 50నుంచి 60 ఏండ్ల నుంచి సుమారు 150 మంది రైతులం వ్యవసాయం చేసుకొని జీవనోపాధి పొందుతున్నావ ఎన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సమాలోచన చేసి తమ భూములను ధరణి పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు ఎకరాల భూమిని నిరుపేద కుటుంబాలకు ఇస్తానన్న ప్రభుత్వం.. ఇచ్చుడేమో ఉన్నది లాగేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని



హెచ్చరించారు. కార్యక్రమంలో గుమ్మడిదల ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, వివిధ మండలాల సర్వేయర్లు ఉన్నారు.

ప్రాణాలైనా పోయినా భూములు ఇవ్వం



రహదారులు లేని సమయంలో కూడా కాలినడకన వచ్చి వ్యవసాయం చేసుకొని కూరగాయ పంటలు పండించి జీవనోపాధి పొందుతున్నాం. ప్రాణా లైనా ఇస్తాం.. కానీ భూములు మాత్రం ఇవ్వం.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను మానుకోవాలి.

\- పద్మ, రైతు

ఈ భూమే మాకు ఆధారం..



తాతల తండ్రుల నుంచి వంశపారం పర్యంగా వస్తున్న ఈ భూమే మాకు ఆధారం. కూరగాయల పంటలు పండించుకొని జీవనోపాధి పొందుతు న్నా. గత పాలకులు మాజీ ఎమ్మెల్యే కీర్తిశే షులు విట్టల్ రెడ్డి మాకు సర్టిఫికెట్లు ఇచ్చినప్పటికీ.. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలుమార్లు సర్వే చేసినప్పటికీ ధరణి పాసు బుక్కులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నది. వెంటనే ధరణి పాస్ బుక్కులు ఇవ్వాలి.

\- బొక్క సత్యనారాయణ, రైతు

రైతులకు న్యాయం చేయడానికే సర్వే..



జిల్లా రెవెన్యూ అధికారుల ఆదేశా నుసారం గుమ్మడిదల గ్రామంలోని సర్వే నెంబర్ 109లో గల 168:02 ఏకరాల భూ సర్వే కార్యక్రమాన్ని చేపట్టాం. ఈ వివరాలను జిల్లా అధికారు లకు పంపతాం. ఈ భూమునుల రాష్ట్ర ప్రభుత్వం తీసుకో వడా నికి సర్వేలు నిర్వహిసున్నదన్న అనుమానాలను తీసివేయా లి. ప్రస్తుతం ఉన్న సర్టిఫికెట్ల ప్రకారం కబ్జాలో ఉన్న రైతుల కు న్యాయం చేయడం కోసమే సర్వేను నిర్వహిస్తున్నాం.

–గంగాభవాని, తహసీల్దార్

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-సదాశివపేట

ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య ఆధ్వర్యాన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమావేశం అయినప్పటికీ.. పూర్తి స్థాయిలో నాయకులు రాకపోవడంతో మొక్కుబడిగా జరిగింది. వివధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను వినిపించారు. కొలుకూరు సర్పంచ్ భూపాల్‌రెడ్డి.. దళితబంధు పథకం ఉన్నవారికే ఇస్తున్నారని, బీదవారికి, లేనివారికి ఆ పథకం ఉపయోగపడడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎంపీడీవో పూజ ఓ బీఆర్ఎస్ కార్యకర్తలాగా ప్రవర్తిస్తున్నా రన్నారు. వెంకటాపూర్ ఎంపీటీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాలలో ఏదైనా అభివృద్ధి జరిగితే ప్రోటోకాల్ పరంగా తమను గుర్తించడం లేదని, శిలాఫలకాలపైన తమ గుర్తింపు లేకుండా పోతున్నదని సభాముఖంగా వాపోయారు.ముగింపు సమయంలో ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పల్లెలు అన్ని రకాలుగా అభివృద్ధిలో దూసుకెళుతున్నాయన్నారు. అదేవిధంగా ఎంపీడీవో పూజ మాటాడుతూ.. గ్రామాల్లో ఏ సమస్య లేకుండా చూస్తానని, తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను వెంటనే పరిష్కరిస్తున్నాననారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డి.అంజయ్య, పలు శాఖలఅధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల మహా ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సంగారెడ్డి

హామీల అమలును కోరుతూ ఈనెల 22న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరిగే కల్లుగీత కార్మికుల మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సంగారెడ్డిలోని ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆశన్న గౌడ్, రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తు న్నారన్నారు. తాళ్ళు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోవడం, కాళ్ళు చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతుందన్నారు. రెండ్రోజులకు ఒకరు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టీ మోకులు.. సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2023- 24 బడ్జెట్ లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కుల వృత్తిదారులకు ఇచ్చిన జీవో ఎంఎస్



నెంబర్ 5 ప్రకారం కల్లుగీత వృత్తి చేస్తున్న వారందరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహకారం అందించాలన్నారు. ఎక్స్‌గ్రేషియా యధావిధిగా కొనసాగిస్తూనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రకటించిన గీతన్న బీమా అమలు చేయాలన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ధర్నాలో.. జిల్లాలోని కల్లుగీత కార్మికులు గౌడ సోదరులు వృత్తిదారులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణా గౌడ్, నాయకులు కుమార్ గౌడ్, మహేష్ గౌడ్, సత్యనారాయణ, చంద్రశేఖర్ గౌడ్, వీరేశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో లయన్స్ క్లబ్ ముందుండాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

పర్యావరణ సమతుల్యాన్ని కాపాడేవిధంగా మట్టి వినాయకులను తయారుచేసేలా చైతన్యం కల్పిస్తూ.. రైతులకు తగు విధంగా చేయూతనిస్తూ, విద్యా, వైద్యపరమైన సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ముందుండాలని ఆ క్లబ్ 320డి. ఏడో రీజియన్ విటల్ , రీజియన్ చైర్మెన్ ఆశా నిమ్మగడ్డ అన్నారు. 2023-24 లయనిక్ సంవత్సరానికి గాను ఏడో రీజియన్ మొదటి సమావేశం సికింద్రాబాద్‌లోని లయన్స్ భవన్‌లో ఆశా నిమ్మగడ్డ అధ్యక్షతన



జరిగింది. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ సేవాకార్యక్రవాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నలుగురు జోన్ చైర్మెన్లు, పన్నెండుగురు అధ్యక్ష,కార్యదర్శి ,కోశాధికారులు,డిస్ట్రిక్ట్ చైర్మెన్లు నాగరాజు, నర్సింహరాజు, పద్మావతి గార్లతో పాటు సంగారెడ్డి చైర్మన్ జి.వెంకన్న, కోశాధికారి రామప్ప తదితరులు పాల్గొన్నారు.

'సాయుధ రైతాంగ పోరాట' ముగింపు సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నేడు(ఆదివారం) జరగనున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి. మహబూబ్ ఖాన్ ఒక ప్రకటనలో పిలుపుని చ్చారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి పార్టీ శ్రేణులు వేలాదిగా తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ముఖ్యఅతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి వాగ్గేయ కళాకారులు గోరేటి వెంకన్న, సినీ సంగీత దర్శకులు వందేమాతరం శ్రీనివాస్, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, కాళోజి అవార్డు గ్రహీత, వాగ్గేయ కళాకారులు జయరాజు పాల్గొంటారనారు. కాబట్టి ఈ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.



తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలి

నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ శనివారం జోగిపేట పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్మెన్ బాలయ్య మాట్లాడుతూ తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడగానే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తానని చెప్పి మోసం చేశారన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రభాకర్ గౌడ్, ప్రభాత్, వెంకటరమణ, సతీష్, నర్సింలు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన అవగాహన సదస్సు



నవ తెలంగాణ-మెదక్ టౌన్

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ విమోచన దినోత్సవ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎబీవీపీ మెదక్ కన్వీనర్ మాట్లాడుతూ విద్యార్థులకు మరుగున పడిన చరిత్రను మెరుగు పెట్టి చూపించారు. నిజాం పాలన నుంచి విమోచన పొంది 76 సంవత్సరాలు కావస్తున్నా, దురదృష్టవశాత్తు అనుకున్న మేర అభివృద్ధి జరగట్లేదని గుర్తు చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సంస్థానంగా పిలుచుకున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు పోరాడిన పద్ధతిని పోరాటపటిమను వివరించారు. జిల్లా కన్వీనర్ శశికాంత్ ప్రభుత్వ తెలంగాణ వ్యతిరేక విధానాన్ని ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శశికాంత్, ఎస్ఎఫ్‌డి జిల్లా కన్వీనర్ విజ్ఞాన్, సత్య వంశీ, గణేష్, బద్రి, వరా, భాను కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేర్యాల

ముదిరాజ్ సంఘం చేర్యాల పట్టణ అధ్యక్షుడు చింతల రవి తల్లి ఐల్లమ్మ (68)గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి శనివారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి, రవిని ఓదార్చారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు చంటి,సతీష్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, రాష్ట్రనాయకుడు ముస్త్యాల బాల నర్సయ్య, యాట యాదగిరి, అంకుగారి శ్రీధర్ రెడ్డి,రావుల ఉమేష్ గౌడ్,పెంబర్ల రాజశేఖర్, అరిగె కనకయ్య, యాట బిక్షపతి తదితరులు ఉన్నారు.

డ్రైవింగ్ లర్నింగ్ పత్రాలు అందజేత



నవ తెలంగాణ - దౌల్తాబాద్

దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఇంద్రుప్రియల్ చెట్లనర్సంపల్లి మాచినపల్లి గ్రామాలకు చెందిన యువకులకు 67 లర్నింగ్ లైసెన్స్ అందజేయడం జరిగిందని బిజెపి మండల ఉపాధ్యక్షులు గడ్డ మీది స్వామి మాట్లాడుతూ అన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే దుబ్బాకను అభివృద్ధి చేయడంతో పాటు తన సొంత నిధులతో దుబ్బాక యువతకు లైసెన్స్ లో అందజేయడం ఎంతో సంతోషకరమని అదేవిధంగా ఆసక్తి కలిగిన యువతులు కూడా అప్లై చేసుకోవాలని కోరారు.ఆసక్తికర మహిళలకు ట్రైనింగ్ ఇచ్చి లైసెన్స్ కూడా ఇవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వీరమ్మ గ్రామ అధ్యక్షులు బరకం సత్తయ్య బూత్ అధ్యక్షులు మేడ్చల్ మహేష్ చారి కార్యకర్తలు రాజిరెడ్డి, సాయి, నాగులు, బిక్షపతి ,తదితరులు పాల్గొన్నారు.

బాలనర్సయ్య మరణం చాలా బాధాకరం



నవతెలంగాణ-తొగుట

మండలంలోని లింగం పేట గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు జెయాల బాల నర్స య్య మరణం చాలా బాధాకరమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచా రం వ్యక్తం చేశారు.శనివారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మంగ నర్సింలు,గొడుగు ఐలయ్య తో కలిసి ఆయన మృతదేహానికి నివాళి అర్పించారు.మొదటి నుండి బీఆర్ఎస్ పార్టీకి బాలనర్సయ్య అండగా ఉండేవారని గుర్తు చేశారు. విషయం తెలుసుకున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారని తెలిపారు.కుటుంబానికి అండగా ఉంటామని తెలిపినట్లు చెప్పారు.ఈ సందర్భంగా బాలనర్సయ్య కుమారులు జేయాల రవి, అశోక్, లను పరామర్శించి ఓదార్చారు.పరా మర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు అబీద్ హుస్సేన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమెర్,నాయకు లు సంకుర్తి నర్సాగౌడ్,దాసరి ధనుంజయ,సూరం పల్లి ధర్మయ్య సంకుర్తి లక్ష్మణ్ గౌడ్, వరుణ్ తదితరులు ఉన్నారు.

అవగాహనతోనే పర్యావరణ పరిరక్షణ

- మహిళలకు రుతు ప్రేమపై అవగాహన
- ఫ్యాడ్స్ వాడకాన్ని తగ్గించుకోవాలి
- మెన్సస్ కప్పులనే వాడాలి
- పర్యావరణ సంరక్షకురాలు, డాక్టర్ శాంతి



నవతెలంగాణ-నంగునూరు

మానవ సృష్టికి మూల కారణం రుతు ప్రేమ అని పర్యావరణ సంరక్షకురాలు, డాక్టర్ శాంతి అన్నారు. శనివారం నంగునూరు మండలంలోని బడ్డిపడగ గ్రామంలో రుతు ప్రేమ పై మహిళలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. 80 శాతం ప్లాస్టిక్‌తో తయారయ్యే ప్యాడ్స్ వాడడం వల్ల మహిళలు క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో మంత్రి హరీశ్ రావు ప్రత్యేక చొరవతో గ్రామ గ్రామాన ఋతుప్రేమపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఆడవారికి రక్షణ కవచం రుతు చక్రమని చెప్పారు. మహిళలు ప్యాడ్స్ వాడకాన్ని తగ్గించుకొని మెన్సెస్ కప్స్ వాడాలని సూచించారు. మెన్సేస్ కప్స్ వాడకం వల్ల మహిళలకు ఖర్చు తగ్గి ఆదాయం ఆదా అవుతుందన్నారు. అలాగే ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. దీని వాడకం వల్ల కాలుష్యం తగ్గుతుందని తెలిపారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రసాయానాలు ఉన్న డైపర్లు, ఫ్యాట్స్, వాడవద్దని మహిళలకు సూచించారు. రాష్ట్రానికే ఆదర్శంగా సిద్దిపేట ఉండేలా ప్రతి మహిళ మెన్సెస్ కప్స్ వాడి కాలుష్యాన్ని తగ్గించాలని కోరారు. మహిళల్లో చైతన్యం తేవడం వల్లనే చాలామంది మెన్సస్ కప్స్ వాడుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తడిసిన ఉమా, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మైపాల్ రెడ్డి, సర్పంచులు వేముల కొండల్ రెడ్డి, ఎం.డి.అజీద్, ఎపీఎం ఆంజనేయులు, సీసీలు లింగం, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్,వీఓఏ భాను, అంగన్ వాడి టీచర్లు, ఆశాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రభుత్వ పాఠశలలో ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహార పథకం పేరుతో వచ్చే దాసర నుంచి తలపెట్టిన బ్రేక్ఫాస్ట్ పథకాన్ని స్వాగతిస్తున్నామని బి ఆర్ ఎస్ వి పట్టణ అధ్యక్షుడు మహిపాల్ గౌడ్, కొర్డినేటర్ ఇరుగంటి రమేష్ లు అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు చిత్రపటలకు విద్యార్థులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షుడు కర్రోళ సతీష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అశోక్, పోతులా నరేష్, గంగి శ్రీను, బసంపల్లీ నాగరాజ్, లక్ష్మణ్, రమేష్, తిరుపతి, పవన్, వాసు తదితరులు పాల్గొన్నారు.



చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

నవ తెలంగాణ-నర్సాపూర్ : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నర్సాపూర్ మున్సిప్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అనిత అన్నారు. కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా జడ్జి అనిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాల యొక్క ప్రాముఖ్యతను ఆవశ్యకతను తెలుసుకోవాలన్నారు. అనంతరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అంబర్ సింగ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు వివిధ రకాల కెమికల్స్‌తో తయారుచేసిన వినాయక విగ్రహాలను పెట్టకుండా, మట్టితో తయారుచేసిన విగ్రహాలను ప్రతిష్ఠించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఏజీపీ సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ కుమార్ ,ఎస్సై శివకుమార్, న్యాయవాదులు శ్రీనివాస్ గౌడ్ ,స్వరూప రాణి ,మధు శ్రీ , తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయకుల తయారీ

నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ప్రజ్ఞాపూర్ నందు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను తయారు చేయడానికి ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ కృషి చేశారు. శనివారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మట్టి విగ్రహం తయారు చేశారు. మట్టి వినాయకులే ముద్దు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకులు వద్దు అనే నినాదంతో విద్యార్థులు అందరూ మట్టి వినాయకులను తయారు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల వల్ల జలచర జీవులు కూడా ప్రాణంతో ఉంటాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వల్ల జలచర జీవులు రంగులు, కెమికల్స్ వాడడం ద్వారా చనిపోతాయి. మనకు కూడా ఈ రంగులు కెమికల్ హాని చేస్తాయి. కావున మట్టి వినాయకులనే పూజిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్, ప్రేమలత, భాగ్యమ్మ, వంట కార్మికులు లక్ష్మి కళ్యాణి విద్యార్థులు అందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని విద్యార్థులు మట్టి వినాయకులను ఇంటికి తీసుకుని వెళ్లారు.



ఎస్సైని సన్మానించిన సర్పంచ్

నవతెలంగాణ-మద్దూరు : మద్దూరు ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన షేక్ యూనుస్ అహ్మద్ అలీని దూల్మిట్ట మండలంలోని కూటిగల్ సర్పంచ్ దోమ బాలమణి బాలకృష్ణ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

గర్భిణులకు పౌష్టికాహారం అందించాలి

నవ తెలంగాణ -గజ్వేల్ : గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బయ్యారం గ్రామంలో శనివారం గర్భిణులకు పోషకాహార కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు అన్ని సౌకర్యాలు పౌష్టికాహారం గుడ్లు అందిస్తుం దని ఆయన వివరించారు. ఐసిడిఎస్ సూపర్ వైసర్ సౌజన్య మాట్లాడుతూ గర్భిణీలు, బాలెనంత వారి ఆరోగ్యం నిమిత్తం చిరు ధాన్యాలు అయినటువంటి సజ్జలు, కొర్రలు,రాగులు, అరిసెలు, పెసర్లు, సామలు, మినుములు అందించాలన్నారు. జొన్నలు, అటుకులు, బెల్లం అలాగే ఆకుకూరలు గురించి వాటి వల్ల గర్భిణీలకు లభించే పోషణ గురించి వివరించారు. వార్డు సభ్యులు కస్పరెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలాగే ఆశ వర్కర్లు, ఎఎన్ఎం అనిత ,అరుణ, మేట్టమ్మా అలాగే అంగన్వాడీ టీచర్లు చిలివేరి అనిత, స్రవంతి పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు రూ.5 వేల కోట్లతో ప్రత్యేక కార్పొ రేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-తొగుట : ముదిరాజ్ లకు రూ.5 వేల కోట్లతో ప్రత్యేక కార్పొ రేషన్ ఏర్పాటు చేయాలని ముదిరాజులు డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ముదిరాజుల ర్యాలీకి మండలం నుండి అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే, ఎంపీ టిక్కెట్లు కేటా యించాలన్నారు. సిద్దిపేటలో ముస్తాబాద్ చౌరస్తా నుండి పాత బస్టాండు వద్దకు ర్యాలి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించామన్నారు.కార్య క్రమంలో మండల ముదిరాజ్‌లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ-జహీరాబాద్

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును చేస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం.. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎమ్మార్పియస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి చిరంజీవి మాదిగ డిమాండ్ చేశారు. వర్గీకరణను డిమాండ్ చేస్తూ మూడోరోజు కొనసాగిన దీక్ష శిబిరాన్ని ఆయన శనివారం సందర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా గత 29 ఏండ్లుగా మాదిగ, మాదిగ ఉపకులాలను మోసం చేయడంలో అందరూ ఒక్క తల్లి పిల్లలే అనీ వ్యాఖ్యానించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. అలాగే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ..వర్గీకరణకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలన్నారు. కాగా ఈ దీక్షకు రంజోల్ నర్సిములు, డిగ్గి రాములు, ఇ.సంపత్ కుమార్ తదితరులు తమ సంఘీభావాన్ని తెలిపారు. దీక్ష శిబిరంలో సంగారెడ్డి జిల్లా కార్యదర్శులు ఉల్లాస్ మాదిగ, అలిగె రాజు మాదిగ, జహీరాబాద్ ఎమ్మెస్పీ నియోజకవర్గ కన్వీనర్ డి.జయరాజ్ మాదిగ, ఎమ్మార్పియస్ నాయకులు పి.సుకుమార్, ఎస్. సురేష్, అగస్టీన్, రాజు, మాణిక్, రాంపూర్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో జి 5 టౌన్ షిప్ సహకారంతో మట్టి వినాయక విగ్రహాలను గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మానస మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను ఎక్కువ శాతం వినియోగించాలన్నారు. పందిళ్ళ గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారు కూడా మట్టి వినాయకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాతూరు గ్రామానికి చెందిన అరేపల్లి స్వామి(38) శుక్రవారం రాత్రి మృతి చెందాడు .శనివారం మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డిలు భాదిత కుటుంబాని పరామర్శించి,రూ 15వేల ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు సర్పంచ్ ఉప్పరి అరుణ నర్సింలు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు మల్లేశ్ ముదిరాజ్, మత్స్యకార సంఘం ఉపాధ్యక్షుడు రమేష్, కొక్కొండ కనకయ్య, సతీష్, శివరాములు మహేందర్, స్వామి, ప్రశాంత్, బాలయ్య తదితరులున్నారు.